## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వారా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:54 | బుధవారం సెప్టెంబర్ 17 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## అంధ విద్యార్థులకు సిఎం చేతుల మీదుగా
# వాద్యపరికరాలు అందచేత



హైదరాబాద్,సెప్టెంబర్16: అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ రేట్ల తగ్గింపు
# ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



2లో..

హైదరాబాద్,సెప్టెంబర్16 : జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు.

# స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ ఉద్యమం





రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రెండో రోజు జరిగిన కలెక్టర్ల సమావేశంలో స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జనవరి నుంచి వేస్ట్ అనేది ఎక్కడా కనిపించకూడదని, 83 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేశామని, చెత్తపై పన్ను కూడా రద్దు చేశామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల కోసం కార్పొరేషన్ ద్వారా నిధులు ఇస్తున్నామని, స్వచ్ఛ భారత్ కోసం ఏ జిల్లాలో అయినా పైలట్ ప్రాజెక్టుగా కార్యక్రమాలు చేపడితే అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. స్వచ్ఛత అంటే పరిశుభ్రత పాటించడమే కాదని, ప్రజల ఆలోచనా విధానం కూడా మారేలా చూడాలని, ఎలాంటి కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యం ఉంటేనే సక్సెస్ అవుతుందని చెప్పారు. ఒత్తిడి తగ్గించుకునేందుకు గతంలో హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు అదే తరహాలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. పేజి 2లో ▶

- జనవరి నుండి ఎక్కడా చెత్త కనిపించకూడదు
- ప్రజలు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి
- చేతి వృత్తులను కాపాడే బాధ్యత కలెక్టర్లదే
- ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ
- 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు
- 2047 నాటికి 50% గ్రీన్ కవర్ లక్ష్యం

## అక్రమ వలసలకు చెక్ పెట్టేందుకు కఠిన నిర్ణయం

- 16 వేల మంది విదేశీయుల బహిష్కరణకు సన్నాహాలు
- నూతన వలసల చట్టాల ప్రకారం చర్యలు
- నార్కోటిక్స్ సంబంధిత నేరాలకు పాల్పడిన విదేశీయులపై దృష్టి
- దరికంపై పోరాటంలో అక్రమ వలసలు ప్రధాన అడ్డంకి



దేశం నుంచి దాదాపు 16 వేల మంది విదేశీయులను బహిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. భారత్‌లో ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త వలసల చట్టాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. నార్కోటిక్స్ రవాణా, ఇతర నేరాలకు పాల్పడిన దాదాపు 16,000 మందిని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో దేశంలోని వివిధ ప్రాంతాల్లో అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం నిర్బంధ కేంద్రాల్లో ఉన్నవారిని దేశం నుంచి బహిష్కరించేందుకు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పలు జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి.

సెప్టెంబర్ 2న అమల్లోకి వచ్చిన కొత్త చట్టం, 'వలసలు, విదేశీయుల చట్టం-2025' ప్రకారం ఫోర్జరీ పత్రాలతో దేశంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులకు కఠిన శిక్షలు ఉంటాయి. ఈ చట్టం నాలుగు పాత చట్టాల స్థానంలో వచ్చింది.

పేజి 2లో ▶


## ప్రజలకు జీఎస్టీ సంస్కరణల లబ్ధిని వివరించాలి

- 2027 లోపు రీసర్వే పూర్తి చేయాలి
- నిర్దేశిత గడువులోగా రికార్డుల ప్రక్షాళన
- మైనింగ్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి
- బీపీఎస్, ఎల్ఆర్ఎస్ స్కీమ్ లపై దృష్టి పెట్టాలి
- ఉచిత ఇసుకపై ప్రజల సంతృప్తి స్థాయి పెరగాలి
- ఎక్సైజ్ శాఖలో పారదర్శకత ఉండాలి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- రెవెన్యూ, ఆదాయార్జన శాఖలపై సమీక్ష



2లో

## ప్రభుత్వ సేవలకు రేటింగ్‌లు



2లో

- క్వాంటం వ్యాలీ భవనాల డిజైన్లు
- క్షేత్ర స్థాయి సమాచారం ఆర్టీజీఎస్ నుండి తీసుకోవాలి
- నవంబర్ నుండి ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అందుబాటులోకి


# జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి




ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# కృత్రిమ కాళ్ల అమరికకు ఆర్థికసాయం



సిఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు

**హైదరాబాద్,సెప్టెంబర్16 :**
**కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సిఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు.**

ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయనిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.

# అక్రమ వలసలకు చెక్ పెట్టేందుకు కఠిన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి



దీనిని బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటు ఆమోదించగా, ఏప్రిల్ 4న రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. తప్పుడు ధ్రువపత్రాలతో దేశంలోకి ప్రవేశించిన విదేశీయులకు కనీసం రెండేళ్లు, గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.1 లక్ష నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

భారత్‌లో పేదరికం ఇంకా తీవ్ర సమస్యగా ఉండగా, సంక్షేమ పథకాలు అమలు చేసినా అక్రమ వలసలు దీనికి ప్రధాన అడ్డంకిగా నిలుస్తున్నాయి. సరిహద్దు దేశాల నుంచి అక్రమంగా వచ్చిన విదేశీయులు చట్టవిరుద్ధంగా నివసించడమే కాకుండా, అసలైన లబ్ధిదారులకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం, అక్రమ వలసదారులను దేశం నుంచి బహిష్కరించడానికి వీలు కల్పిస్తోంది.

# స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ ఉద్యమం

మొదటిపేజీ తరువాయి

**చేతి వృత్తులకు చేయూత**

ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలకు అవసరమైన కలప కోసం చెట్లు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. చేతి వృత్తులు, కుల వృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఒక కార్యక్రమాన్ని రూపొందించి, వారికి వెదురు సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాద్దామని, సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా



ముందుగానే పైపులైన్లు పెట్టేలా నిర్మాణం చేపట్టాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలను అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయితీలుగా తీర్చిదిద్దాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా, డ్రెయిన్లు సరిగ్గా లేని చోట మేజిక్ డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. మరుగుదొడ్లు లేని చోట వాటిని నిర్మించాలని, పంచాయితీల్లో పిట్స్ ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసేలా చూడాలని, అత్యవసర పనులకు నిధులు తక్షణం మంజూరు చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**గ్రీన్ కవర్ పెంచే బాధ్యత కార్పోరేట్లకు**

రాష్ట్రంలో ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సక్రమంగా జరగాలని, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాలు శుభ్రంగా ఉండేలా కలెక్టర్లు చూసుకోవాలని సూచించారు. నెట్ జీరో, వేస్ట్ టూ వెల్త్ కాన్సెప్టుతో పని చేయాలని, గ్రీన్ కవర్ పెంచడానికి కృషి చేయాలని కోరారు. 2029 నాటికి 39 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ విషయంలో కార్పోరేట్ సెక్టార్ ను కూడా ఇన్వాల్వ్ చేయాలని, 10-20 మంది కార్పోరేట్లకు కొంత ప్రాంతం ఇస్తే ఫారెస్ట్ ఏరియాను అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. నగర వనాలు కూడా అభివృద్ధి చేయాలని, కార్తీక మాసాన్ని కూడా సెలెబ్రేట్ చేసుకుందామని, ఎకో టూరిజం మనకు అతిపెద్ద వనరు అని, విద్యార్థులకు ఇచ్చిన గ్రీన్ పాస్ పోర్టును ప్రమోట్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలకు రేటింగ్‌లు

మొదటిపేజీ తరువాయి

**ఫైళ్లన్నీ ఆన్ లైన్ చేయాల్సిందే**
**టెక్నాలజీ వినియోగంపై మంత్రులు, అధికారులకు శిక్షణ**
**యువ ఐఏఎస్‌ల సేవలు వినియోగించుకుంటాం**
**క్వాంటం భవనాల డిజైన్లపై కలెక్టర్ల అభిప్రాయం**

వివిధ ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు ఇకపై రేటింగ్‌లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం వ్యాలీ, వాట్సప్ గవర్నెన్స్, డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై సీఎం సమీక్షించారు. పాలనలో టెక్నాలజీ వినియోగంపై జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కొన్ని ప్రభుత్వ శాఖల పనితీరు మరింతగా మెరుగు పడాల్సిన అవసరం ఉందని, రెవెన్యూ లాంటి శాఖల పనితీరు మరింత బాగుపడాలని అన్నారు. అన్ని ప్రభుత్వ సేవల్ని రేటింగ్ చేయాలని నిర్ణయించామని, కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీని కూడా తనిఖీ చేస్తామని తెలిపారు. సీనియర్ అధికారులు కూడా తమ పని విధానం మార్చుకోవాలని, ఇకపై తమ తమ శాఖలకు సంబంధించిన క్షేత్ర స్థాయి సమాచారం కోసం పదే పదే కలెక్టర్లను నివేదికలు అడిగే పరిస్థితి రాకూడదని అన్నారు. ఆర్టీజీఎస్ నుండి అవసరమైన మేరకు నివేదికలు తీసుకోవాలని, ఉన్నతాధికారులు కలెక్టర్లను రిపోర్టులు కోరడం వల్ల పనులు ముందుకు కదలడం లేదనే విమర్శలకు ఇకపై చెక్ పెట్టాలని అన్నారు.

**ఫైళ్లన్నీ ఆన్ లైన్ చేయాల్సిందే**

రెండు నెలల్లో 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్ లైన్ లో ఉండాల్సిందేనని చంద్రబాబు ఆదేశించారు. మానిప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్‌ను కూడా తీసుకువస్తామని, నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు ముందడుగు వేయాలని సూచించారు. ఆర్టీజీఎస్ ద్వారా అవేర్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, దీని ద్వారా 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని తెలిపారు. నవంబర్ నెలలోగా డేటా లేక్ పూర్తిగా అందరికీ అందుబాటులోకి వస్తుందని, వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి ఏయే జిల్లాలు తమ పనితీరు ఎక్కడెక్కడ మెరుగుపరుచుకోవాలో రియల్ టైంలో చెప్పేలా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు నవంబర్ నాటికి సిద్ధమవుతాయని, టెక్నాలజీ వినియోగంపై అక్టోబర్ నెలలో మంత్రులు, అధికారులు, కలెక్టర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని సీఎం వెల్లడించారు.

**టెక్నాలజీ ఎకో సిస్టం తెస్తాం**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ఇతర అత్యవసర సమయాల్లో ప్రజలను అలెర్ట్ చేసేలా అలెర్ట్ బ్రాడ్‌కాస్ట్ సిస్టం ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. అలాగే సీసీ టీవీ ఫుటేజీలను అనాలసిస్ చేసే పరిస్థితి తీసుకురావాలని అన్నారు. చురుగ్గా ఉండే యువ అఖిల భారత సర్వీసు అధికారుల సేవల్ని వినియోగించుకుంటామని, ఏపీలో టెక్నాలజీ ఎకో సిస్టం క్రియేట్ చేసేందుకు ఐదుగురు యువ అధికారులను నియమించామని చెప్పారు. ఇటీవల చాలా మంది యువ ఐఏఎస్‌లలో వినూత్న ఆలోచనలు ఉన్నాయని, అలాంటి వారిని ఎంపిక చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

**క్వాంటం భవనాల డిజైన్లు**

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో క్వాంటం వ్యాలీ భవనాల డిజైన్లను ప్రదర్శించి, వాటిపై కలెక్టర్ల అభిప్రాయాలను సీఎం కోరారు. భవిష్యత్తులో 3 వేల క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ల ఏర్పాటుకు వీలుగా కార్యాలయ స్థలం అందుబాటులోకి రానున్నట్టు చంద్రబాబు వెల్లడించారు. 80 వేలమంది పనిచేసేలా క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణం చేపడుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

# ప్రజలకు జీఎస్టీ సంస్కరణల లబ్ధిని వివరించాలి

మొదటిపేజీ తరువాయి

అభ్యంతరాల్లేని భూములను రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, భూములు, ఆదాయార్జన శాఖలపై కలెక్టర్ల సదస్సులో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ విభాగానికి వచ్చే ఫిర్యాదుల్లో 70 శాతం మేర ఆర్ఓఆర్ కు సంబంధించినవేనని, గత పాలకుల తప్పుల వల్ల ఈ పరిస్థితి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ఇష్టానుసారంగా వ్యవహరించిందని, ఇప్పుడు ఆ చట్టాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తుల రక్షణకు వీలుగా కొత్త చట్టం తెచ్చామని చెప్పారు. భూముల్ని కాజేయడానికి 22ఏలో పెట్టి బ్లాక్‌మెయిల్ చేశారని, రీసర్వే చేసి ఈ రికార్డులను సరి చేయాలని, నిర్దేశిత గడువులోగా వీటిని ప్రక్షాళన చేయాలని ఆదేశించారు.

వివిధ ధృవీకరణ పత్రాలకు సంబంధించి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని, కులం ధృవీకరణ పత్రాన్ని శాశ్వత ప్రాతిపదికన ఇవ్వాలని సూచించారు. నివాస, వయో ధృవీకరణ కోసం ప్రతీ ఏటా జారీ చేయవచ్చని, 2027 కంటే ముందే రీసర్వే ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని అన్నారు. రికార్డులన్నీ ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా పని చేయాలని, జియో ట్యాగింగ్, క్యూఆర్ కోడ్ కూడా పెట్టి రికార్డులు ఇస్తామని చెప్పారు. గ్రామ కంఠంలోని ఆస్తులకు స్వామిత్వ పథకం కింద యాజమాన్య పత్రాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, సింహాచల భూముల పంచ గ్రామాల సమస్యను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూలో టెక్నాలజీ ఇంటిగ్రేషన్ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వివరించారు.

**జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలు తెలియజేయాలి**

జీఎస్టీ 2.0 సంస్కరణల వల్ల రాష్ట్ర ప్రజలకు ప్రతి ఏటా రూ.8 వేల కోట్ల మేర ప్రయోజనం కలుగుతుందని చంద్రబాబు తెలిపారు. పన్నుల తగ్గింపుపై ఈ నెల 19న నోటిఫికేషన్లను జారీ చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని, గ్రామ స్థాయి వరకూ ఏ వస్తువుకు ఎంత పన్ను తగ్గిందన్న అంశాలను




ప్రజలకు తెలిసేలా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. జీవిత బీమా, ఆరోగ్య బీమాపై ఇప్పుడు జీఎస్టీ లేదని, యూనివర్సల్ హెల్త్ కార్డ్‌పై ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందో అంచనా వేయాలని సూచించారు. జీఎస్టీ పన్నుల తగ్గింపు ప్రయోజనాలపై నెల రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, యోగాంధ్ర విషయంలో ఎంత పెద్ద రికార్డు సృష్టించారో, జీఎస్టీ సంస్కరణల విషయంలోనూ అదే స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 22 వరకూ ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని, ఇందులో మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం పేర్కొన్నారు.

**ప్రజల సంతృప్తే ముఖ్యం**

ఆదాయాలు తగ్గకుండా జిల్లా కలెక్టర్లు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. ముఖ్యంగా మైనింగ్ ఆదాయంలో ఏ జిల్లాలు వెనుకంజలో ఉన్నాయో బేరీజు వేస్తామని, కొన్ని జిల్లాల్లో ఆదాయం గణనీయంగా పడిపోవడానికి కారణం ఏమిటో విశ్లేషించాలని తెలిపారు. జిల్లాల వారీగా మైనింగ్ ఆదాయం పెరగాలని, మైనింగ్ ఎక్కువ ఉన్న చోట వ్యాల్యూ అడిషన్ కు వెళ్లాలని సూచించారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి రావాలని, రూ.1,000 కోట్ల రెవెన్యూను ప్రభుత్వం కోల్పోయి ప్రజలకు ఉచిత ఇసుక అందిస్తోందని, ఇలాంటి అంశాల్లో ప్రజలు సంతృప్తి పడేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం పైసా కూడా ఆశించకుండా ఉచితంగా ఇసుక ఇస్తుందని, కేవలం రవాణా ఖర్చులు మాత్రమే వారు భరించాలని, ఇసుక తీసుకెళ్లేందుకు ముందుకు వచ్చిన ప్రజలను అడ్డుకోవద్దని చంద్రబాబు తెలిపారు.

**బీపీఎస్-ఎల్ఆర్ఎస్ స్కీమ్ పై దృష్టి సారించాలి**

తిరుపతి ఎర్రచందనం డిపో వద్ద సీసీ టీవీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలని, ఎర్రచందనం దుంగలను వ్యాల్యూ అడిషన్ చేసి ఉత్పత్తులు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. ఎర్రచందనం ఉత్పత్తులు, ఇతర అంశాలు తెలియజేసేలా డిపో వద్ద ఎక్స్పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. మోటారు వాహనాల పన్నులపై కలెక్టర్లు దృష్టి సారించాలని, మున్సిపల్ విభాగం శాటిలైట్ చిత్రాల ఆధారంగా అక్రమ కట్టడాలను గుర్తించేలా ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ స్కీమ్ లను పూర్తి చేసేలా కలెక్టర్లు దృష్టి పెట్టాలని, కొత్త లే-అవుట్లలో డ్రైన్లకు స్థలం కేటాయించేలా అధికారులు చూడాలని అన్నారు. స్వర్ణ పంచాయత్ పోర్టల్ ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని తెలిపారు. గత ప్రభుత్వంలో అతి పెద్ద కుంభకోణం లిక్కర్ స్కాం అని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ శాఖను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆన్‌లైన్ పేమెంట్లు 100 శాతం జరగాల్సిందేనని, ప్రపంచ ప్రమాణాలతో రీహాబిలిటేషన్, డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# రూ.25 లక్షల ఆరోగ్య బీమా హామీ ఏమైంది?

దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ మానస పుత్రిక ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించి, దానిని అనారోగ్యశ్రీగా మార్చిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పేదల ఆరోగ్య సంజీవని అని, పేద కుటుంబాలకు మరో పునర్జన్మ అని ఆమె అన్నారు. ఏడాదిన్నరగా రూ.2,500 కోట్లు బకాయిలు ఆసుపత్రులకు పెండింగ్ పెట్టారంటే ఆరోగ్యశ్రీ అమలుపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో తేటతెల్లమయ్యిందని ఆమె విమర్శించారు. బకాయిల భారం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు.

ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసమని వైఎస్ షర్మిల అన్నారు. పథకాన్ని ప్రైవేట్ బీమాతో ముడిపెట్టడం అంటే ప్రజారోగ్యానికి ఎసరు పెట్టడమేనని ఆమె తెలిపారు. ఎన్నికల్లో చంద్రబాబు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అన్నారు, కానీ ఇప్పుడు దానిని 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెడుతున్నారని



ఆమె మండిపడ్డారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడే ఆరోగ్యశ్రీపై ఇన్ని కుట్రలు ఎందుకని, ఎవరి లాభం కోసం ఇదంతా చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

ఏడాదికి ఆరోగ్యశ్రీ కింద రూ.4 వేల కోట్ల కేటాయింపుకి మనసు రాని ప్రభుత్వానికి, ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడానికి వేల కోట్లు ఎక్కడ నుండి వస్తాయని ఆమె నిలదీశారు. ఆరోగ్యశ్రీ కింద 1.60 కోట్ల కుటుంబాలకు ప్రభుత్వం చెల్లించే దాని కన్నా, బీమా కంపెనీలు ఇచ్చేది తక్కువని, రూ.2.5 లక్షల లోపు ఆరోగ్య బీమా, ఆపై ఖర్చును ట్రస్ట్ చెల్లించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. దేశంలో ప్రైవేట్ బీమా అమలు చేసిన 18 రాష్ట్రాల్లో 16 రాష్ట్రాలు తిరిగి ప్రభుత్వ ట్రస్ట్ విధానానికి మార్చుకున్నాయని, ప్రైవేట్ బీమా భారం తప్ప లాభం కాదని ఒప్పుకున్నాయని ఆమె గుర్తు చేశారు. ట్రస్ట్ విధానంలో ఇంతకాలం నడిచే మన రాష్ట్రంలో ప్రైవేట్ బీమాను ప్రారంభించడంలో ఆంతర్యం ఏంటో చంద్రబాబు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

వెంటనే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేట్‌కి లింక్ పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ట్రస్ట్ విధానంలోనే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ పథకాన్ని నడపాలని వైఎస్ షర్మిల కోరారు. ఆసుపత్రులకు బకాయిలు పడ్డ రూ.2,500 కోట్లను తక్షణం చెల్లించాలని, సమ్మెను విరమింపజేయాలని, ఉన్నపలంగా ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించేలా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజారోగ్యంపై చెలగాటాలు ఆడొద్దని, రాజకీయాలు ఆపాదించవద్దని, ఆరోగ్యశ్రీ సేవలను

# కాంటిజెంట్ వర్కర్స్ తమ పోరాటాల ద్వారా నెలకు పదహారు వేయిలు జీతాన్ని సాధించుకున్న దాన్ని పదివేల కుదించడం సిగ్గుచేటు డైలీవెజ్, కాంటిజెంట్ వర్కర్స్ ను వెంటనే పర్మినెంట్ చేయాలి

**జన సముద్రం న్యూస్ కొత్తగూడ సెప్టెంబర్ 16 2025**

ఇడంపాక శ్రీశైలం, పిడిఎస్ యు మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి డిమాండ్. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వెజ్ కాంటిజెంట్ వర్కర్స్ ల జీతాలను పాత కలెక్టర్ గెజిట్ ప్రకారం అందించాలని, కాంటిజెంట్ వర్కర్స్ ల జీతాలను తగ్గించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గత ఐదు రోజుల నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న సందర్భంగా ఈరోజు కొత్తగూడ మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న కాంటినెంట్ వర్కర్స్ కు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పిడిఎస్యు, భారత కార్మిక సంఘాల సమైక్య ఐ ఎఫ్ టి యు తమ సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు హాస్టల్స్ లలో పనిచేస్తున్న



కాంటినెంట్ వర్కర్స్ ల జీతాలను 16 వేల నుండి పదివేలకు కుదించడం సంబంధిత ఐటిడిఏ అధికారులకు గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సరైంది కాదని వారు అన్నారు, కాంటిజెంట్ వర్కర్స్ తమ పోరాటాల ద్వారా సాధించుకున్న జీతాలను నేటి ప్రభుత్వం అన్ని జిల్లాలలో కాకుండా కొన్ని జిల్లాల్లో మాత్రమే తగ్గించడం వల్ల వాళ్ళ బ్రతుకు అగమ్య గోచరంగా మారుతుందని వారు అన్నారు. ఇప్పటికే వారు సమ్మె చేస్తున్న సందర్భంగా విద్యార్థులకు మూడు పూటలా వంటలు వండడానికి వర్కర్స్ నిరాకరించడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు . సరైన సమయానికి పాఠశాలకు వెళ్లలేక పోతున్నారు మరుగుదొడ్లు నీటుగా లేక వాటిని శుభ్రం చేసే సిబ్బంది లేక విద్యార్థులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కాంటిజెంట్ వర్కర్స్ మరియు డైలీ వేజ్ వాళ్లను పర్మినెంట్ చేసి, పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే రిలీజ్ చేసి పాత కలెక్టర్ గెజిట్ ప్రకారం వారికి జీతాలు నెల నెల మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా సంక్రాంతి వేసవి సెలవులలో జీతాలు ఇచ్చి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని వారు అన్నారు. ఈ యొక్క సంఘీభావ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు, మాజీ జెడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, పి వై ఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, ఐఎఫ్టియు మోటార్స్ వర్కర్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్యరామ్ సింగ్, వీరారెడ్డి, దినేష్, దనసరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ ను అర్ధరాత్రి అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము.

● **మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**

మహబూబాబాద్ జిల్లా ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ నిన్న నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై వీడిసి జరిపిన దాడిపై స్పందించిన మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యానగర్ లోగల వారి నివాసం పై దాదాపు ఇద్దరు ఏఎస్ఐ లతో కూడిన 10 మంది పోలీస్ బృద్ధం అర్ధరాత్రి నుండి వేధిస్తూ పోలీస్ స్టేషన్ రావాలని రాత్రి అంత వేదించిన నిర్మల్ టౌన్ సీఐ పై చర్యలు తీసుకోవాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది వీడీసీ పై చర్యలు తీసుకోకుండా అన్యాయం జరిగిందని సమస్య పై స్పందించి న నాయకులను వేదించడం రాత్రి



అంత నిద్రలు లేకుండా చేసి అక్రమ అరెస్టులు చేయడం కరెక్ట్ కథన్నారు ఈ అక్రమ అరెస్టు ను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రశ్నించే గొంతుకలా పైన తెలంగాణ లో ఈ ప్రభుత్వం అణిచివేయడం మొదలు పెట్టారని, మొన్న తీన్మార్ మల్లన్న పైన దాడి,,నిన్న విశారాధన్ మహారాజ్ పైన మాటల యుద్ధం... ఇవ్వల గౌడ సంఘం నాయకులు అమరవేణి నర్సా గౌడ్ పైన అక్రమ అరెస్ట్ మొదలయింది ఏది ఏమైనా అక్రమ అరెస్ట్ లకు భయపడేది లేదు, ఎక్కడ



అన్యాయం జరిగిన ప్రశ్నిస్తానే ఉంటామని బహుజన రాజ్యం సాధించే వరకు పోరాడుతాం అని అన్నారు ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగె భద్రసేన గౌడ్, అధికార ప్రతినిధి, లింగాల వీరబాద్రం గౌడ్, గౌరవ అధ్యక్షులు మద్యల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్ ఉప అధ్యక్షులు బొమ్మకంటి మహేష్ గౌడ్, గౌడ్ పెద్దమనుషులు, జిల్లా కమిటీ అందరూ పాల్గొన్నారు.

# కలోత్సవాలు, టి.యల్.యం. మేళాలు విజయవంతం.

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 17 సెప్టెంబర్**

సందర్శించిన జమ్మికుంట తహసిల్దార్. ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి. తెలంగాణ సంస్కృతిని కళ్ళకు కట్టేటట్లుగా ప్రతిబింబించే విధంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో కలోత్సవాలు ప్రారంభమయ్యాయి. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి (క్రియేటివిటీ) ని వెలికితీయడమే ఉపాధ్యాయుల విధి అని జమ్మికుంట మండల విద్యాశాఖ అధికారి హేమలత మేడం ఈ కలోత్సవాల ప్రారంభం సందర్భంగా సూచించారు. ఈ కలోత్సవాలను , టి.ఎల్.ఎం మేలను నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని అభివర్ణించారు. తదనంతరం జమ్మికుంట తహసిల్దార్ వెంకటరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై టిఎల్ఎం మేలా లో భాగస్వాములు కావడం జరిగింది. ఇట్టి



టి.ఎల్.ఎం.మేళాకు జమ్మికుంట మండలంలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం భోధనోపకరణాలను ప్రదర్శించి వారి ప్రతిభను కనబరిచారు. ఇట్టి కలోత్సవాలు టి.ఎల్.ఎమ్ మేళాలో జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేసినారు. కలోత్సవాల మేళాలో ప్రథమ,



ద్వితీయ, తృతీయ బహుమతుల విజేతలను మండల విద్యాధికారి హేమలత మేడం ప్రకటించారు. ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఆబాది), ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట బాయ్స్, తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనుగుల. ఇట్టి కళోత్సవాలు, టిఎల్ఎం మేలా కు ఆదిత్యం ఇచ్చిన జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు కు మండల విద్యాశాఖ అధికారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన డిప్యూటీ సీఎంఓ ను కలిసిన క్యాతనపల్లి ప్రెస్ క్లబ్

● **పేషంట్ కేర్ ఏ ముఖ్యం డి వై సీఎంఓ మధు కుమార్**

**జనసముద్రం రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 16**

సింగరేణి ఏరియా ఆసుపత్రులలో పేషెంట్ ఆరోగ్యమే లక్ష్యంగా అందరూ పనిచేస్తున్నారని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధు కుమార్ అన్నారు.తమ ఆసుపత్రికి వచ్చిన పేషంట్ల కేర్ మాత్రమే తమ లక్ష్యమని,అన్ని వర్గాల వారితోపాటు పాత్రికేయులు ఈ విషయమై సహకరించాలని ఆయన కోరారు. మంగళవారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ కో ఆర్డినేటర్ దుస్స శివప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయులు వారిని కలిసిన సందర్భంగా



ఆయన ఈ వాఖ్యలు చేశారు.తాను గతంలో ఇక్కడే చెస్ట్ ఫిజీషియన్ గా పనిచేశానని,ఈ ప్రాంతం వారితో తనకు చాలా పరిచయాలున్నాయని అన్నారు.ప్రస్తుతం ఇదే హాస్పిటల్ కి డిప్యూటీ సీఎంఓ గా తాను రావడం తనకు సంతోషాన్ని ఇస్తున్నదన్నారు.ఇది ఓ మంచి బాధ్యతగా భావిస్తున్నానన్నారు. చీటికిమాటికి రిఫర్లు చేస్తున్నారన్న అపోహను తొలగించి ఉన్నత స్థాయి వైద్యం ఇక్కడే అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తనకు ఎంతో సహకరిస్తున్నారని ఆయన అన్నారు. కాగా బెల్లంపల్లి డివైసిఎంఒగా పనిచేసి అక్కడ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రిగా తీర్చిదిద్ది రామకృష్ణాపూర్ వచ్చిన మధు కుమార్ ను క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు అభినందించారు. రామకృష్ణాపూర్ కు బదిలీపై వచ్చిన సందర్భంగా ఆయనకు మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.అధ్యక్షులు కలువల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేరుగు నారాయణ, కోశాధికారి పరికిపండ్ల రాజు,ఉపాధ్యక్షులు తూముల భవిష్యత్, సహాయ కార్యదర్శి పోలుదాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదల నివారణకు రోడ్ల పై గుంతలు, మరియు పిచ్చి మొక్కలను తొలగించిన పోలీస్ అధికారులు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**





మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ప్రధాన రహదారుల్లో ఏర్పడిన క్రాక్స్, గుంతలను మట్టితో పూడ్చి, రోడ్డు ఇరువైపులా పెరిగి అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిడం జరిగింది. జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది

# భారీ వర్షాలకు కూలిపోయిన కాల్వర్టును సందర్శించిన పంచాయతీ రాజ్ అధికారులు, సింగిల్ విండో చైర్మన్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భీమ్లాతండా - కంబాలపల్లి వెళ్లే మార్గమధ్యలో కొత్తూరు సమీపంలో ఉన్న కల్వర్ట్ రోడ్డు మూడు రోజుల కింద పూర్తిగా కూలిపోయింది దీంతో అటువైపు పూర్తిగా ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి. ఆ విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అదే రోజు మండల అధికారులతో కూలిపోయిన కాల్వర్టును పరిశీలించారు. అనంతరం మన నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కి తెలియపరిచడంతో వారు వెంటనే స్పందించి కూలిపోయిన కాల్వర్ట్ కు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రయాణికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఈరోజు పంచాయతీరాజ్ ఈ ఈ విద్యాసాగర్ డి ఈ వాసు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి కాల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఎమర్జెన్సీ కింద నిధులు మంజూరు చేయించి తాత్కాలిక మరమ్మతులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ అనిల్, సింగిల్ విండో డైరెక్టర్ తెల్లం బిక్షం, మాదే భద్రయ్య, కాంట్రాక్టర్ కత్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల స్వాగత వేడుకలు.

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



వైయస్సార్ ఫంక్షన్ హాల్లో స్వాగత వేడుకలు అంబరాన్ని అంటాయి. కృషి ఐటిఐ, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాలల స్వాగతం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మరియు కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదవాలని, కాలేజీ జ్ఞాపకాలు ఎంతో మధురంగా ఉంటాయని కళాశాలలో మంచిగా చదివి ఎదగాలని అన్నారు. కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో పోటీ పడాలని, ఇటీవల విడుదలైన ఐటిఐ పరీక్షలలో మన కృషి ఐటిఐ విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులను సాధించారని చెప్పుటకు ఎంతో గర్వంగా ఉంది. డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి ఐటీ ప్రిన్సిపల్ నామోజు రమేష్ శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొలను శ్రవణ్ రెడ్డి శ్రీ సాయి కృపా డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ యాకూబ్, మోయిన్, శ్యామ్, ఆర్తి, నాగ మల్లేష్, దీపిక, హర్షియా, సుమలత,కృష్ణ కుమార్, రాంబాబు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో రోజంతా ఎంత ఉత్సాహంగా గడిపారు. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా గోలి తిరుపతయ్య.

● **రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కొమ్మిడి మల్లారెడ్డి అధ్యక్షతన ఎన్నికలు.**

**జనసముద్రం న్యూస్ 16 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**




ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గోల్డెన్ స్మైల్ స్కూల్లో జరిగిన రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులు ఎల్కతుర్తి మండల కేంద్రంలో హనంకొండ జిల్లా ఎన్నికల అధికారులు సంజీవరెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎల్కతుర్తి లో ఎన్నికలు జరుపుకున్న రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గోలి తిరుపతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యూనిటీ కార్యదర్శిగా పెరుమాండ్ల రామస్వామి కోశాధికారిగా సూరారం



గ్రామానికి చెందిన పిట్టల రమేష్ జలుగుల గ్రామానికి చెందిన పెద్ది కిషన్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా కే వెంకటయ్య వైస్ ప్రెసిడెంట్ గా ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గొడిశాల శశికళ,బి.శ్రీనివాస్ రావు,జి. దశరథం దండపల్లి, సూరారం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి మాధవరావు దామెర గ్రామానికి చెందిన నిరంజన్ రావు. గౌరవ అధ్యక్షులుగా కే మల్లారెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతయ్య మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

జనసముద్రం
బుధవారం సెప్టెంబర్ 17 2025

# రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయండి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఈ నెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ విలీన సభ పోస్టర్ ను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల సిపిఐ ( ఎంఎల్)న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం ఎదుట ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా సిపిఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సనప పొమ్మయ్య మాట్లాడుతు దేశంలో ప్రజలను విభజించి పాలించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందుత్వ ఫాసిజం పేరుతో ప్రజల మధ్యన మతకల్లోలం సృష్టిస్తూ మైనాటి వర్గాల హక్కులకి



భంగం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాలను,అక్రమాలను ప్రశ్నించే వాళ్ళపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలకు, ప్రజలకు రక్షణ గా ఉన్న విప్లవ కారులను ఎన్ కౌంటర్ పేరుతో హత్యలు చేస్తుందని అన్నారు. ఈదేశంలో ప్రశ్నించే గొంతుకులను తొక్కి పడుతూ మాట్లాడే హక్కు లేకుండా ప్రభుత్వం చేయాలని చూస్తోందన్నారు. అందుకనే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ సంస్థలు ఐక్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని అన్నారు. సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ ( ఎంఎల్)న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ పార్టీలు విలీనం అవుతున్నాయని,ఇకనుండి రెండు విప్లవ సంస్థలు సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీగా ప్రజల కోసం పని చేయాలనే నిర్ణయానికి వచ్చాయని అన్నారు. ఈనెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి, మేదావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఎస్.కె.మదార్. బండపల్లి వెంకటేశ్వర్లు. కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి. జాటోత్ బిక్షపతి.హెచ్చు యాకయ్య. ఎస్. కవిత. సట్ల యాకయ్య. సుమన్. గణేష్. వీరన్న.ఎడ్ల మల్లయ్య.నర్సిరెడ్డి. తది తరులు పాల్గొన్నారు.

# ధర్మారం మండల వ్యాప్తంగా గ్రామాల్లో గ్రామ పాలన అధికారులు

**జన సముద్రం న్యూస్ : సెప్టెంబర్ 16**
**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పాలన సౌలభ్యం కొరకు గ్రామ పాలన అధికారులను నియమించింది. ధర్మారం తాహశీల్దార్ కార్యాలయ పరిధిలో 12 మంది గ్రామ పాలన అధికారులు ఎం.గంగా జమున (దొంగతుర్తి ) , జె.లీల (కొత్తూరు), ఎన్.రజిత(మల్లాపూర్) , సిహెచ్.పావని( ఖిలా వనపర్తి) , ఎస్.శ్యామల(ధర్మారం-2) , ఎన్. సతీష్ (పత్తిపాక), ఎం.వెంకటేష్ (బొట్ల వనపర్తి), పి.అనిల్(కటికనపల్లి) , జి సంజీవ్(ధర్మారం-1) , వెంకటరమణ(నంది మేడారం) , ఎల్లయ్య(కమ్మరా?న్పేట్) , వి. బాలయ్య రచ్చపల్లి లు తేదీ 12 సెప్టెంబర్ 2025 శుక్రవారం రోజున విధుల్లోకి చేరారు. ధర్మారం మండల వ్యాప్తంగా గ్రామాల్లోకి గ్రామ పాలన సేవలు మొదలయ్యాయి.

# విద్యార్థుల భవిష్యత్తు,రాష్ట్ర భవిష్యత్తు

- **విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**జగిత్యాల సెప్టెంబర్ 16 జన సముద్రం జిల్లా ప్రతినిధి**





జగిత్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీచేసి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిందని ప్రస్తుతం ప్రతి రోజు అందించే మెనూ ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డైట్ మెనూ ను పక్కాగా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది.చదువుల్లో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్,ఇంచార్జీ ప్రిన్సిపాల్ రవి, ముకీమ్, నాజిం, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా ఘనంగా నిర్వహించుకోవాలని బిజెపి నాయకులు సమావేశం..

- **భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం..**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయము నందు పాత్రికేయ మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ సెప్టెంబర్ 17 న జరగబోయే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఉద్దేశించి సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు 15 1947న భారతదేశ వానికి స్వాతంత్రం వచ్చిన దేశం నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతత్వం రజాకార్ల ఆకృత్యాల మధ్య నలిగిపోయింది నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే శిక్షార్హం అయింది చెప్పుకుంటూ పోతే నిజాం ప్రభుత్వం లో తెలంగాణ ప్రజలు నరకం చూశారని తెలంగాణ రాష్ట్రం సహా మహారాష్ట్ర కర్ణాటకలోని పలు జిల్లాలతో కూడిన హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ససేమిరా అన్న నిజాం సొంత ఇస్లామిక్ దేశంగా ఉండాలని భావించాడు హైదరాబాదును కలిపే ప్రయత్నం చేశాడు నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజలు వీరత్వానికి ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ ఆక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న




లొంగిపోవడంతో తెలంగాణ స్వాతంత్రం లభించింది ఒక ప్రాంతానికి స్వేచ్ఛ స్వాతంత్రం లభించి న రోజు అంటే అది పెద్ద పండుగ రోజు కానీ తెలంగాణకు స్వాతంత్రం దక్కిన సెప్టెంబర్ 17 మాత్రం ఇక్కడ ఏ ప్రత్యేకత లేకుండా నేటి తరానికి తెలియకుండా తొక్కి పెట్టారు నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమైనటువంటి కర్ణాటక మహారాష్ట్రలో కలిసిన జిల్లాల్లో ఆయా ప్రభుత్వాలు అధికారికంగా విముక్తి దినోత్సవాలను నిర్వహిస్తున్నాయి అయితే సంతుష్టీకరణ రాజకీయాలకు పెద్దపీట వేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు అధికారికంగా నిర్వహించేందుకు వెనుకడుగు వేశారు ఇక్కడి స్వాతంత్ర పోరాటం నిజాంను ఎదిరించిన యోధుల త్యాగాలు పోరాటాలు నేటి తరానికి తెలియాలన్నా వారిని సముచితంగా స్మరించుకోవాలి అన్న సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని 1998 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర శాఖ నిర్ణయించడం జరిగింది. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నాటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ విద్యాసాగర్ రావు నేతృత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసింది 2014 సంవత్సరంలో స్వరాష్ట్రం సాధించిన తర్వాత సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవచ్చు అని ప్రజలు ఆశించారు కానీ ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద వైఖరి వల్ల తెలంగాణ ప్రజల ఆశలు అడియాశలే అయ్యాయి ఉద్యమ కాలంలో 17 సెప్టెంబర్ అధికారికంగా ఎందుకు నిర్వహించారు అని నిలదీసిన కేసిఆర్ అధికారంలోకి రాగానే ఓవైసీలకు తలకి స్వరం మార్చారు రజకారుల వారసులైనటువంటి ఎంఐఎం కు భయపడి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్ కర్నాటి ధనంజయ దాసరి మల్లేశం పడమటి జగన్మోహన్ రెడ్డి ఏలె చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నర్రోతం రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి లు మేడి కొటేష్ , తడిసిన మల్ల రెడ్డి, మాయ దశరథ విజయ భాస్కర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మా రావు, మీడియా కన్వీనర్ ఆకుతోట రామ కృష్ణ, సుధాగాని ఉదయ్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు , మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, మేకల రవీందర్, రెడ్డి, డిఎల్ఎన్ గౌడ్, సుర్వి శ్రీనివాస, మాయదశరద, పట్నం కపిల్,

# వాహన చోదకులు ప్రయాణీకులు తస్మాత్ జాగ్రత్త.

- **దుమ్ము కారణంగా శ్వాసకోశ,కంటి సమస్యలు.**

**జనసముద్రం న్యూస్ 16 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**



ఎల్కతుర్తి మండల పరిధిలోని సూరారం పెట్రోల్ పంపు వద్ద జరుగుతున్న నూతన హైవే రోడ్డు నిర్మాణ పనుల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు పనులు వేగంగా సాగుతున్నప్పటికీ, పనుల నాణ్యత నియంత్రణ లేకపోవడం, తగినంత నీటి పిచికారీ చేయకపోవడం వలన విపరీతమైన దుమ్ము ఎగసిపడుతోంది.మోటార్ సైకిళ్లు, ఆటోలు, బస్సులు, లారీలు దుమ్ములో ప్రయాణించాల్సి రావడం వల్ల డ్రైవర్లు, ప్రయాణికులు, పాదచారులు గణనీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, మహిళలు ఈ దుమ్ము కారణంగా శ్వాసకోశ సమస్యలు, కంటి రాపిడి వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం మంచిదే కానీ దానిని సక్రమంగా నిర్వహించకపోతే ప్రజలకు ఇబ్బందులు తప్పవు. రోజూ దుమ్ము మేఘాల మధ్య ప్రయాణించడం చాలా కష్టమవుతోంది. అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని దుమ్ము తగ్గించే విధంగా నీటి ట్యాంకర్లను వినియోగించాలి అని కోరుతున్నారు.స్థానిక ప్రజలు అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రహదారి నిర్మాణ పనులను శ్రద్ధగా కొనసాగించాలని, వాహనదారుల సమస్యలను తగ్గించే చర్యలు చేపట్టాలని మండల ప్రజలు వాహన చోదకులు సమీప అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జనసముద్రం న్యూస్ : సెప్టెంబర్16**
**(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు



తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ , డిపిఓ వీరబు చ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అతి చిన్న వయసులో అవయవ దానం చేసి చరిత్రలో నిలిచిన చిన్నారి

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి (సెప్టెంబర్ 16 ) ఎల్లారెడ్డిపేట**




ఢిల్లీకి చెందిన 20 నెలల ధనిష్ఠ అనే చిన్నారి భారతదేశంలోనే అతి చిన్న వయసులో అవయవాలను దానం చేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించింది. తన ఇంట్లో ఆడుకుంటూ మొదటి అంతస్తు నుండి కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. వైద్యులు ఆమెను బ్రెయిన్ డెడ్ గా ప్రకటించినప్పటికీ, ఆమె శరీరంలోని ఇతర అవయవాలు బాగానే పని చేస్తున్నాయి. ఆమె తల్లిదండ్రులు, ఆశిష్ కుమార్, బబితా దంపతులు తమ కూతురి అవయవాలను దానం చేయడానికి ధైర్యమైన నిర్ణయం తీసుకున్నారు. ధనిష్ఠ గుండె, కాలేయం, రెండు కిడ్నీలు, రెండు కార్నియాలను సర్ గంగారామ్ హాస్పిటల్‌లో సేకరించి, ఐదుగురు వేర్వేరు రోగులకు అమర్చారు. ఈ దానం ద్వారా ఐదుగురు వ్యక్తులకు కొత్త జీవితాన్ని ప్రసాదించింది ధనిష్ఠ. ఈ గొప్ప పనిని ఆమె కుటుంబం చేయడం ద్వారా, భారతదేశంలో అవయవ దానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి, స్ఫూర్తిని నింపింది. తను మరో ఐదు మంది ప్రాణాలు కాపాడింది

# భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బహిరంగ మార్కెట్ రేటు చెల్లించాలి

- **తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.16) జనసముద్రం న్యూస్ భువనగిరి:-**

రంగారెడ్డి జిల్లా గౌరెల్లి నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి-930 గా పిలువబడే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బుక్ వాల్యూ కాకుండా బహిరంగ మార్కెట్ రేటు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహా కార్యదర్శి



కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న పోచంపల్లి వలిగొండ మండలాలకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి,వలిగొండ మండలాలకు సంబంధించి 15 గ్రామాలలో 455 ఎకరాలు భూసేకరణ చేసి,42 కిలోమీటర్ల పొడవున మన జిల్లా గుండా రహదారి నిర్మాణం కానున్నదని అన్నారు.బహిరంగ మార్కెట్లో ఎకరం ఒక్కటికి ఒక కోటి నుండి మూడు కోట్ల వరకు ధర పలుకుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం ఎకరాకు 24 లక్షలు మాత్రమే ఇస్తామని చెప్పడం సమంజసం కాదని,దీన్ని పున పరిశీలన చేయాలని కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి,మంచాల మధు,రైతులు కళ్లెం రాఘవ రెడ్డి,సామ మధుసూదన్ రెడ్డి,పాక మల్లేశ్ యాదవ్,గూడూరు బుచ్చి రెడ్డి,భూపాల్ రెడ్డి,బాణాల ఎల్లారెడ్డి,వారల శేఖర్ రెడ్డి,వారల సుదర్శన్ రెడ్డి,మలిగ రవీందర్,కంటే లింగ స్వామి,తోట శ్రీనివాస్ దితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 16**



హుజురాబాద్ నియోజకవర్గంలో శాలపల్లి ఇంద్రనగర్ గ్రామంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ చొరవతో మేకల ఓదెలు తండ్రి కొమురయ్య కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును నాయకులైన అరుకుటి విష్ణు ద్వారా పంపించడం జరిగింది .ఈ కార్యక్రమలో శాలపల్లి ఇంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరాపల్లి రాకేష్, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంజాల అరవింద్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు రాచపల్లి ఓదెలు, మ్యాకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# రైతాంగానికి యూరియా కొరత,ఎల్కతుర్తి మండలంలో కష్టాల పర్వం

- రైతు రక్షణ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్.

**జనసముద్రం న్యూస్ 16 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**





ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ మాట్లాడుతూ, ఎల్కతుర్తి సొసైటీ బ్యాంక్ వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరి ఉన్న కూడా టోకెన్ల ప్రకారం ఒక రైతుకు రెండు బస్తాలు చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నారు అయితే మంగళవారం టోకెన్లు ఇవ్వడం లేదని మండలంలోని రైతులు తెలియజేశారని సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు టోకెన్లు ఇప్పించడం జరిగిందని హింగే భాస్కర్ తెలియచేస్తూ మండల కేంద్రంలో యూరియా కొరత రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత వానాకాలం వ్యవసాయంలో అత్యంత కీలక దశలో రైతులు ఎరువుల కోసం అల్లాడుతుండటం గమనార్హం. యూరియా లేక పంటలు వాడి పోతున్నాయనే ఆందోళనలో రైతులు రాత్రింబవళ్లు సొసైటీ, బ్యాంకుల ముందు క్యూలైన్లలో గడుపుతున్నారు. నిద్రాహారాలు మాని పడిగాపులు కాస్తూ, ఎరువుల కోసం వేచి చూసే పరిస్థితి రైతాంగం రోజువారీ జీవితాన్ని దెబ్బతీస్తోంది.చాలామంది రైతులు వయస్సు, అనారోగ్యం కారణంగా గంటల తరబడి క్యూలైన్లో నిలబడలేక ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రైతులు ఆనారోగ్య సమస్యలకు గురీ అవుతుండగా, వర్షం,ఎండలతోనూ నిల్చోవడం మరింత భారమవుతోంది.రైతుల బాధలు వర్ణనాతీతం అని హింగే భాస్కర్ ఆవేదనతో తెలిపారు.యూరియా సరఫరాలో జాప్యం రైతాంగాన్ని నేరుగా ప్రభావితం చేస్తోంది. పంటకాలం మధ్యలో ఎరువు అందకపోతే దిగుబడులు తీవ్రంగా తగ్గే అవకాశం ఉందని, ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని మరింత కుదేలు చేస్తుందని ఆయన హెచ్చరించారు.రైతుల కష్టాలను గుర్తించి, ప్రభుత్వం తక్షణమే యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించాలని, ప్రతి రైతు అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రైతాంగం ఊపిరి పీల్చే రోజు ఎప్పుడోనని ఎదురు చూస్తున్న పరిస్థితి ఎల్కతుర్తి మండలమంతా కనిపిస్తోంది. పంటలతో పాటు రైతుల కలలు వాడిపోకుండా అధికార యంత్రాంగం వెంటనే చురుకుగా కదలాలన్నది సమితి నేతల అభ్యర్థన. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి అధ్యక్షులు హింగే భాస్కర్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముషీరాబాద్ లో నాలా ప్రమాద స్థలాన్ని పరిశీలించిన బీజేపీ కార్పొరేటర్స్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**



మల్కాజిగిరి ముషీరాబాద్ లోని వినోభానగర్ లో దినేష్ అనే యువకుడు వర్షం లో నాలా లో పడి ప్రమాదానికి గురైనా స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ హైడ్రా, జి. హెచ్. ఎం. సి, వాటర్ వర్క్స్ లలో పరస్పర సమన్వయ లోపం వల్లే ఇటువంటి ప్రమాదలకు కారణం అన్నారు. వర్షాకాలం లో ముందే సంసిద్ధంగా ఉండాల్సిన వ్యవస్థలు పదే పదే చెప్పినా నిర్లక్ష్యం తో వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రారంభోత్సవాలకు పోటీ పదే ఇంచార్జి మంత్రులు, మేయర్ ఇప్పుడు ఎందుకు కనపడలేరు అన్నారు. ఇప్పటి కైనా బాధ్యులపై చెర్యలు తీసుకొని, బాధితులకు పరిహారం ఇవ్వాలని, ముందు ముందు ఇటువంటి పరిస్థితులు రాకుండా చెర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, కొప్పుల నర్సింహా రెడ్డి,శ్రవణ్, బండారు శ్రీవాణి, రవి చారీ తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సై బండి మోహన్ గారికి శాలువా పూల మాలలతో ఘన సన్మానం

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**





సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి ఈరోజు హుజూర్నగర్ టౌన్ హాల్లో ఐ ఎన్ టి యు సి అనుబంధం లోకల్ ఆటో యూనియన్ గురించి ఎస్సై బండి మోహన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ఓనర్స్ కి ఈ ఎస్ ఐ సౌకర్యం సదుపాయాలు కలగజేసుకోవాలని ప్రతి ఒక్క డ్రైవర్ కాకి చొక్క ధరించాలని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటించాలని అలాగే డ్రగ్స్ గంజాయి అరికట్టాలని ఆటో డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు అలాగే ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ అడ్డంగా కలగకుండా చూడాలని డిపార్ట్మెంట్కు సహకరించాలని ఆయన అన్నారు అదేవిధంగా ఐఎన్టియుసి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఐ ఎన్ టి యు సి అండగా ఉంటుందని అన్నారు ఎల్లవేళలా కార్మికులను కాపాడుకుంటూ ఉంటుందని అన్నారు హుజూర్నగర్ ఐ ఎన్ టి యుసి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువాయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్ కోసం ఎంతవరకైనా పోరాడుదాం అని కార్మికుల కోసం ఐఎన్టీయూసీ పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎన్బిసి ఉర్జునారు మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ రఫీ ఉపాధ్యక్షులు పశ్చిమాల లింగరాజు సెక్రటరీ రాంబాబు సలహాదారు కొల్లూరి రాము బల్వంత్ సింగ్ ఫ్రెండ్స్ లోపల ఆటో యూనియన్ అధ్యక్షులు కరణం గోపి ఉపాధ్యక్షులు జక్కుల కృష్ణ కోశాధికారి లతీఫ్ కార్యదర్శి చెడపొంగు సాయి ఎర్రారం అధ్యక్షులు బైరు సతీష్ శివ తారక్ తదితరులు కార్మికులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీలో కాలిపోయిన బోరు మోటార్లను వెంటనే మరమ్మతులు చేయించాలి

- ఆస్తి పల్లి చెల్లించిన వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.16) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ ఇందిరమ్మ కాలనీలో కాలిపోయిన రెండు మంచినీటి బోరు మోటార్లను వెంటనే మరమ్మత్తు చేయించాలని,అదేవిధంగా ఇంటి ఆస్తి పన్ను చెల్లించిన వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం రోజున బీబీనగర్ గ్రామపంచాయతీ కార్యదర్శికి కాలనీ వాసులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, వెంకటేష్, ఉప్పలయ్య, ఐలయ్య, మహేష్, కుమార్, రాజు, ఎల్లేష్, ఉదయ్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 16**



ఇటీవల మరణించిన వారి కుటుంబాల పరిశీలన బెజ్జంకి మండలంలో మంగళవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సుడిగాలి పర్యటన జరిపారు. మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో సంగెం రాజేందర్, దేవక్కపల్లి పంచాయతీ పరిధిలోని వెన్నవానిపల్లెలో పంజాల రాజవ్వ, తలారీవానిపల్లి లో ఎర్ల జ్యోతి మరణించగా, వారి కుటుంబాలని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలతో నివాళులర్పించారు. అంతేకాకుండా వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, జెల్లా ప్రభాకర్, బైర సంతోష్, పులి సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, మచ్చ కుమార్, మచ్చ రాజేశం, కోరుకంటి రాములు, సందీప్, నవీన్, సాదిక్, ఎ.శ్రీనివాస్, రావుల నర్సయ్య, కనగండ్ల చంద్రయ్య, చిక్కుల అయిలయ్య, శీలం నర్సయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వక వాతావరణంలో చదువు కొనసాగించాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

- ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం దీని వల్ల భవిష్యత్తు నాశనం అవుతుంది

**జగిత్యాల సెప్టెంబర్ 16 జన సముద్రం జిల్లా ప్రతినిధి**






జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ఐఎంఎ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడకూడదని, అలా జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని,ఒకరికి ఒకరు సహకరించుకోవాలని పిలుపునిచ్చారు.సీనియర్లు జూనియర్లకు ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని కానీ భయపెట్టరాదని సూచించారు.ర్యాగింగ్ చేయడం ఒక పెద్ద నేరమని,అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు,భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు జగిత్యాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని స్పష్టం చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు తప్పవని విద్యార్థులకు వివరించారు.కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని,ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తనకు చెక్ పెట్టి స్నేహపూర్వక వాతావరణంలో చదువు కొనసాగించాలని సూచించారు.ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ లు ఏర్పాటు చేయాలని అధ్యాపకుల కు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి విద్యార్థులను ప్రశ్నలు అడిగి ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పరీక్షించారు.సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్,అధ్యాపకులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను కలిసిన రీజినల్ చైర్ పర్సన్ రవిందర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.16) జనసముద్రం న్యూస్**



భువనగిరి పట్టణానికి చెందిన రీజనల్ చైర్ పర్సన్ వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి జిల్లా 104 ఏ ఆర్ సి 4 తాటిపల్లి రవీందర్ మంగళవారం రోజున కలెక్టర్ జిల్లా కలెక్టర్ హనుమంతరావుని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని పలు సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు.

# సాక్షి రిపోర్టర్ కుమార్తె జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టిజేయు జిల్లా అధ్యక్షులు షానూర్

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.16) జనసముద్రం న్యూస్**



మోటకొండూరు మండలానికి చెందిన సాక్షి రిపోర్టర్ లోడే చంద్రశేఖర్ గౌడ్ శ్రీలత కుమార్తె లోడే సుదీక్ష గౌడ్ మొదటి జన్మదిన వేడుకలు భువనగిరి పట్టణంలోని ఎస్ వి గెస్ట్ హౌస్ లో ఘనంగా జరిగాయి.ఈ జన్మదిన వేడుకలల్లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆశీర్వదించారు.వారితోపాటు జర్నలిస్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

- సామాజిక కార్యకర్త గాజంగి వీరన్న

**జనసముద్రం న్యూస్ జమ్మికుంట సెప్టెంబర్ 16**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణా కాలనీ ( 27వ వార్డ్ ) లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారించాలని కోరుతూ జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ కు సామాజిక కార్యకర్త,కృష్ణా కాలనీ నివాసి గాజంగి వీరన్న వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ... జమ్మికుంటలోని కృష్ణా కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని,కాలనీ వాసులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.కనకయ్య మేస్త్రి ఇంటి ముందర ఉండే డ్రైనేజీ మీదగల కల్వర్టు డ్యామేజ్ అయిందని దీంతో మురుగు నీరు రోడ్డు పైకి చేరుతుండటంతో కాలనీ వాసులకు సమస్యగా మారిందన్నారు.వర్షాలు పడుతుండటంతో విషజ్వరాలు ప్రబలే అసౌకర్యం లేకపోలేదని తెలిపారు.కాలనీలో వాహనదారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొని కిందపడిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు.రోడ్డుకు ఒకే వైపు డ్రైనేజీ ఉండటంతోనే సమస్య తలెత్తుతుందని, కనకయ్య మేస్త్రి ఇంటి నుండి రెండు వైపులా కాలనీ లో కొత్త డ్రైనేజీ లను నిర్మించాలని, అలాగే కాలనీలో పిచ్చిమొక్కలను తొలగించాలని కోరారు.2021 సంవత్సరంలో పదవ నెలలో మిషన్ భగీరథ నీళ్ళను ఇవ్వడం జరిగిందని,కానీ నల్ల బిల్లు మాత్రం 2019 సంవత్సరం నుండి కట్టాలంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చందనాల జయ రాములు,కురిమిండ్ల కనకయ్య మేస్త్రి,మూల హరీష్,కురిమిండ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 16 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జోనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థు లుచదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తితో ఉండాలని అన్నారు. విద్యార్థి దశలోనే క్రీడలు కూడా చాలా అవసరమని తెలిపారు అనంతరం పిల్లలతో పాటు రిబ్బన్ కట్ చేసి క్రీడలను ఆడి ప్రారంభి0 చారు. రాబోవు రోజుల్లో విద్య మరియు క్రీడలలో పథకాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు క్రీడాకారులు పాల్గొన్నారు

# కాలనీ సమస్యను తీర్చాలంటూ అధికారులకు మొరపెట్టుకుంటున్న కాలనీవాసులు..

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**



సోమవారం మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ చిన్మయ మార్గ్ లేన్ కాలనీవాసులు పాల్గొని తమ కాలనీ లోని వర్షపు నీరు, మురుగు నీరు వల్ల తమ జీవితాలు అస్తవ్యస్తమవుతున్నాయని, వర్షం పడ్డప్పుడల్లా మురుకి నీళ్లు తమ ఇంట్లోకి చేరి, ఇంట్లో నుండి బయటకు, బయట వాళ్ళు ఇంట్లోకి రాలేని పరిస్థితి ఏర్పడుతుందని, ఎన్నో సంవత్సరాలుగా తమ సమస్యను ఎవరు పట్టించుకోవట్లేదని, తమ కాలనీలో రోడ్డు విస్తరణ చేసి , పెద్ద బాక్స్ డ్రైనేజ్ నిర్మిస్తే తప్ప తమ కాలనీకి పరిష్కారం దక్కదని ఉప కమిషనర్ జకియా సుల్తానా కు తమ సమస్యను మొరపెట్టుకొని తమ కాలనీకి స్వయంగా వచ్చి పరిశీలించాలని వినతిపత్రం ఇవ్వడంతో మంగళవారం ఉప కమీషనర్ జకియా సుల్తానా, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ జిహెచ్ఎంసి శాఖకు చెందిన అధికారులతో స్వయంగా చిన్మయ మార్గ్ లేన్ సందర్శించి అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు తమ కాలనీ లోని సమస్యలను అధికారులకు వివరిస్తూ వర్షం పడిందంటే తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని బ్రతకాల్సి వస్తుందని, వృద్ధులు, చిన్నపిల్లలు రోగాల బారిన పడుతున్నారని, తమకు పరిష్కారం చూపి తమ సమస్యను తీర్చాలంటూ కాలనీవాసులు, అధికారుల కాళ్ళ మొక్కి ప్రాధేయపడ్డ తమకు ఎటువంటి భరోసా ఇవ్వకుండా నామమాత్రాన కాలనీ పరిశీలించి అధికారులు వెళ్లిపోయారని కాలనీవాసులు ఆవేదం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీలోనే మహిళలు శోభ, కొమరమ్మ మాట్లాడుతూ తమ సమస్యను స్థానిక నాయకులు, స్థానిక జిహెచ్ఎంసి అధికారులు పరిష్కారం చూపకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి మల్కాజ్గిరి అధికారులు తమ పట్ల వ్యవహరిస్తున్న తీరుని ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా తమ సమస్యను అర్థం చేసుకొని అధికారులు న్యాయబద్ధంగా కాలనీలో సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు సత్యనారాయణ , కొమరమ్మ , జంగాల శ్రీరామ్ యాదవ్, శోభ, అఖిల్, సూరి, కవిత, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలి...





- **గ్రామ పరిపాలనా అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జన సముద్రం న్యూస్ :సెప్టెంబర్16 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా నియమించిన గ్రామ పరిపాలన అధికారులకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం గ్రామాల్లో గ్రామ పరిపాలనా అధికారులను నియమించిందని తెలిపారు. మనం గ్రామాలలో చేసే ప్రతి పని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తారని, ప్రతి పని ఆన్ లైన్ లో నమోదవుతున్నందున ఎటువంటి అవకతవకలకు, నిర్లక్ష్యానికి పాల్పడ్డానికి ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ పాలన అధికారులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలని, ప్రతి రిపోర్ట్ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కార సందర్భంగా క్షేత్రస్థాయి నివేదికలు తప్పనిసరిగా నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత మాత్రమే రాయాలని ఫోన్ ద్వారా సమాచారం సేకరించి రిపోర్టు అందించడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామ పాలన అధికారులు భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన నూతన రెవెన్యూ చట్టం భూ భారతి ను పటిష్టంగా అమలు చేసేందుకు బాధ్యతతో పని చేయాలని, ప్రజల భూ సమస్యల పరిష్కారం పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో రెవెన్యూ శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారి వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని, నిబంధనల ప్రకారం ప్రజలకు మెరుగైన సేవలు సకాలంలో అందించాలని, ఎక్కడ అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గ్రామ పాలన అధికారులను నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, నూతన గ్రామ పరిపాలన అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీగా విధులు

- **కాంగ్రెస్ ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు ఆత్మగౌరవ జీవితం**
- **మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్**





"ట్రాన్స్‌జెండర్లు తక్కువవారు కాదు, తలెత్తుకుని బ్రతికే వారు అని సమాజానికి నిరూపించే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో గౌరవప్రదమైన అవకాశాన్ని కల్పించింది" అని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌ల శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆలోచనల ఫలితంగా ఇప్పటివరకు ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద భిక్షాటన చేసిన వారికి ట్రాఫిక్ నియంత్రణలో అవకాశాలు కల్పించగా, ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో 20 మందిని సెక్యూరిటీ గార్డులుగా నియమించడం చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచిందన్నారు. మంగళవారం మంత్రి ఛాంబర్లో 20 మంది ట్రాన్స్‌జెండర్‌లకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ వార్డులుగా నియామక పత్రాలు అందజేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300%-%400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్రాన్సెండర్ల అభ్యున్నతికి , మీరు ఆత్మగౌరంతో జీవించాలని సీఎం సంకల్పమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు మీరు సమాజంలో గౌరవంగా బ్రతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించాం. కష్టపడి పనిచేస్తే మీకే కాకుండా, ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా తలెత్తే భవిష్యత్తు ఏర్పడుతుంది. మీరు సమాజానికి ఏమాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలి.అని మంత్రి ఉద్బోధించారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి స్పష్టం చేశారు. మహిళా, శిశు సంక్షేమ, ఎస్సీ డెవలప్‌మెంట్ విభాగం సీనియర్ ఐఏఎస్ అధికారి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ .ఇప్పటి వరకు ట్రాన్స్‌జెండర్‌లను తక్కువ చేసి చూశారు. ఇప్పుడు అదే సమాజం అంగీకరించే పరిస్థితి ఏర్పడుతోంది. ఒక చిన్న అడుగుతో గొప్ప మార్పు సాధ్యం అవుతుంది. మీరు నిజాయితీగా పనిచేస్తే గుర్తింపు మీకే వస్తుంది. అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఆసుపత్రుల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ గదులు, మైత్రి క్లినిక్‌ల ద్వారా మానసిక సహాయం, గుర్తింపు కార్డులు, స్కిల్ డెవలప్‌మెంట్, బ్యాంకు లింకేజీ లేకుండా ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ట్రాన్స్‌జెండర్ల సేవలకు ఆసక్తి చూపుతున్నాయని, నియామకాలు ప్రైవేట్, పబ్లిక్ రంగాలపై ప్రభావం చూపి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయని అన్నారు. .బాధితులు. అన్న ముద్ర నుండి.భాగస్వాములు. అనే గౌరవప్రదమైన స్థాయికి తీసుకెళ్తున్నాయి నియామకాలు. ఇది ఉద్యోగం మాత్రమే కాదు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, సమాజంలో నిలబెట్టే జీవితం వైపు తీసుకెళ్లే విప్లవాత్మక అడుగు అని ఒక ట్రాన్స్‌జెండర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిజేబుల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ శైలజ, ఎస్ఐఎస్ ఇండియా లిమిటెడ్ నిర్వాహకులు గిరిజష్ పాండే, ట్రాన్స్‌జెండర్లకు యూనిఫామ్‌లను స్పాన్సర్ చేసిన దీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఫౌండర్ ముకుంద మాల, మౌంట్ ఫాంట్ సోషల్ ఇన్స్టిట్యూషన్ డైరెక్టర్ వర్గీస్ తెక్కనాథ్, ట్రాన్స్ వెల్ఫేర్ ఫౌండర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలి

- **స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్ టోప్పో**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట, ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్ టోప్పో నర్సింహులపేట మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ కు మంగళవారం సూచించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా యూరియా అమ్మకాలను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,వచ్చిన రైతులకు నీడ మరియు మంచినీటి వసతులు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక ఎంపీడీవో రాధిక,డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్,వ్యవసాయ శాఖ ఏఈవోలు తదితరులు ఉన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంను అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు బీ బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గారు

**జన సముద్రం సెప్టెంబర్ 16 రాజన్న సిరిసిల్ల జిల్లా**



బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి గారు సిరిసిల్ల పట్టణ కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయింది. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైంది... భారత్ మాతా కీ జై నినాదం శిక్షార్హం అయ్యింది... భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకం నిషేధమైంది.. తెలుగు భాష పరాయిదిగా మారింది... పచ్చి మతోన్మాది ఖాసీం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ల మూక అకృత్యాలు అన్నీ ఇన్నీ కాదు... మనుషులను వరసలో నిలబెట్టి తుపాకీతో కాల్చి చంపడాలు... చెట్టుకు కట్టి సామూహికంగా ఉరితీయడాలు... మహిళలచే నగ్నంగా బతుకమ్మలు ఆడించడాలు... హత్యలు, అత్యాచారాలు, ఆఘాయిత్యాలు, దోపిడీలు, దొమ్మీలు... చెప్పుకుంటూ పోతే నిజాం రాజ్యంలో ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం సహా మహారాష్ట్ర, కర్నాటకలోని పలు జిల్లాలతో కూడిన హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ససేమిరా అన్న నిజాం సొంత ఇస్లామిక్ దేశంగా ఉండాలని భావించాడు, కుదరని పక్షంలో పాకిస్తాన్ తో హైదరాబాద్ ను కలిపే ప్రయత్నం చేశాడు. నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజల వీరత్వానికి, 'ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో, భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చింది. ఒక ప్రాంతానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభించిన రోజంటే అది పెద్ద పండగ రోజు. కానీ తెలంగాణకు స్వాతంత్ర్యం దక్కిన 17 సెప్టెంబర్ మాత్రం ఇక్కడ ఏ ప్రత్యేకతా లేకుండా, నేటి తరానికి తెలియకుండా తొక్కిపెట్టారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమై కర్నాటక, మహారాష్ట్రలో కలిసిన జిల్లాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా విముక్తి దినోత్సవాలను నిర్వహిస్తున్నాయి. అయితే సంతుష్టీకరణ రాజకీయాలకు పెద్దపీట వేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు 17 సెప్టెంబర్ ను అధికారికంగా నిర్వహించేందుకు వెనకడుగు వేశారు. ఇక్కడి స్వాతంత్ర్య పోరాటం, నిజాంను ఎదిరించిన యోధుల త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి తెలియాలన్నా.. వారిని సముచితంగా స్మరించుకోవాలన్నా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన చినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని 1998లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర శాఖ నిర్ణయించింది. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నాటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సీ. హెచ్. విద్యాసాగర్ రావు నేతృత్వంలో పెద్దఎత్తున పోరాటాలు చేసింది. 1998 సెప్టెంబర్ 17న హైదరాబాద్ నిజాం గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాటి కేంద్ర హెూం మంత్రి ఎల్.కె. అద్వానీ పాల్గొన్నారు. అది మొదలు బిజెపి అధికారిక విమోచన ఉత్సవాల కోసం పోరాటాలు కొనసాగిస్తూనే ఉంది. విద్యాసాగర్ రావు తర్వాత రాష్ట్ర అధ్యక్షులైన నల్లు ఇంద్రసేనారెడ్డి బండారు దత్తాత్రేయ, జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలోనూ అనేక ఉద్యమాలు నడిచాయి. 2014లో స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవచ్చని ప్రజలు అనుకున్నారు. కానీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద్వ వైఖరి వల్ల తెలంగాణ ప్రజల ఆశలు అడియాసలే అయ్యాయి. ఉద్యమ కాలంలో 17 సెప్టెంబర్ అధికారికంగా ఎందుకు నిర్వహించరు అని నిలదీసిన కేసీఆర్ అధికారంలోకి రాగానే ఓవైసీలకు తలొగ్గి స్వరం మార్చారు. రజాకార్ల వారసులైన ఎంఐఎంకు భయపడి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు. సెప్టెంబర్ 17న అధికారికంగా 'తెలంగాణ విమోచన దినం' నిర్వహించాలని డా. కె. లక్ష్మణ్.బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో బిజెపి ఉద్యమాలను కొనసాగించింది. 2017లో డా. కె. లక్ష్మణ్ తెలంగాణ విమోచన యాత్ర చేపట్టి, నాటి నిజాం వ్యతిరేక పోరాటంలో కీలక ఘట్టాలకు సాక్షీభూతంగా నిలిచిన భైరాన్ పల్లి బురుజు, పరకాల అమరధామం, దాశరథిని బంధించిన నిజామాబాద్ జైలు, నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి, ఎర్రుపాలెం, అప్పంపల్లి సహా అనేక ప్రాంతాలను సందర్శించి, వాటిని వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. 2017లో నల్గొండ జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో అప్పటి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా. 2018లో నిజామాబాద్ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకున్నా అప్పుడు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రిగా ఉన్న జి. కిషన్ రెడ్డి చొరవతో స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వమే సెప్టెంబర్ 17వ అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవం' నిర్వహించాలని 2022లో నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. 2022లో తెలంగాణ తొలిసారి విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుకుంది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన ఈ వేడుకల్లో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే, కర్నాటక మంత్రి శ్రీరాములు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అప్పటి నుండి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారిక వేడుకలు నిర్వహిస్తూ వస్తోంది. 2023లోనూ అమిత్ షా. 2024లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి జాతీయ జెండా ఎగరేశారు. కేంద్రమే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, సెప్టెంబర్ 17 ప్రాధాన్యాన్ని తప్పుదారి పట్టించేలా గత ముఖ్యమంత్రి కేసీఆర్ 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా, ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా వేడుకలను అధికారికంగా నిర్వహించారు. పక్కదారి పట్టించే మారుపేర్లతో కాకుండా సెప్టెంబర్ 17 వేడుకలను 'తెలంగాణ విమోచన దినోత్సవం'గానే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నాయకత్వంలో బిజెపి పోరాటాలు కొనసాగిస్తోంది. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలు జరపాలని 1998లో మొదలుపెట్టిన బిజెపి పోరాటం మధ్యలో కరోనా కారణంగా రెండేళ్లు మినహాయిస్తే 25 ఏళ్లుగా కొనసాగుతోంది. ఈసారి బిజెపి విమోచన ఉద్యమ రజతోత్సవాలను జరుపుకుంటున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను జరపాలని కోరుకుంటున్నాం. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకుందాం.. నిజాం, రజాకార్లను ఎదిరించిన యోధులను స్మరించుకుందాం. అని అన్నారు ఈ సమావేశంలో పార్లమెంటు కో కన్వీనర్ ఆడెపు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి బర్కం లక్ష్మి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీమతి కర్నే హరీష జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు జిల్లా కార్యాలయ కార్యదర్శి భాగయ్య జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్ మరియు చందుపట్ల లక్ష్మారెడ్డి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మరియు గంభీరావుపేట్ మరియు విన్నపల్లి మండల అధ్యక్షులు కోడె రమేష్ మరియు లకుపతి నాయక్ మరియు బిజెపి సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి గారు కార్యకర్తలు పాల్గొన్నారు

# హరియాలి తీజ్ పండుగ వేడుకలు

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16:**



జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లేడీస్ క్లబ్ నందు మంగళవారం రోజున హరియాలి తీజ్ పండుగ వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు, హరియాలి తీజ్ పండుగ వేడుకలకు ముఖ్య అతిథులుగా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు సు మీద-శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షురాలు శివకుమారి-చిరంజీవి దంపతులు హాజరయ్యారు, హరియాలి తీజ్ వేడుకలను ఉద్దేశించి లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు సుమిద-శ్రీనివాసులు మాట్లాడుతూ తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం, తీజ్ పండుగ అనేది ప్రధానంగా వివాహిత స్త్రీలు తమ భర్తలు దీర్ఘాయువు, శ్రేయస్సు కోసం జరుపుకునే ముఖ్యమైన హిందూ పండుగని అన్నారు, తీజ్ క్వీన్ గా లహరిప్రియ, శ్రావణ లక్ష్మి, రజని గెలుపొందారు, ఈ కార్యక్రమంలో స్రవంతి-వేణుగోపాల్,నీలిమ-పంతుల, ఠాకూర్ మోహన్ సింగ్-పద్మ పాల్గొన్నారు

# భారత దేశంలో అధికార భాషా హింది.
# -కుందుర్పిలో ఘనంగా హింది దివాన్ దినోత్సవం

**కుందుర్పి, సెప్టెంబర్ 16, జనసముద్రం.**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో హింది దివస్ హిందు దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రధానోపాధ్యాయులు యం.గోపిచంద్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాదికార్లు శకరన్న,తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, ముఖ్య అతిథులు మాట్లాడుతూ. భారతదేశంలో అధికార భాష హిందీ అని, దేవనాగరి లిపిలో వ్రాయబడిన హిందీ భాషను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండు అధికారిక భాషలలో ఒకటిగాభారత రాజ్యాంగ సభచే గుర్తించారనన్నారు.



ఈ మేరకు హిందీకి అనుకూలంగా బీహార్ రాజేంద్ర సింహాతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త్, సేథ్ గోవింద్ దాస్ లు ర్యాలీలు చేసారు. అందుకని, 1949 సెప్టెంబరు 14 న బీహార్ రాజేంద్ర సింహా 50 వ పుట్టినరోజున, హిందీనిఅధికారిక భాషగా స్వీకరించారని తెలిపారు.
ఈ నిర్ణయం 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించిందని తెలియజేసారు.
అంతక ముందు మన దేశం స్వాతంత్ర్యం సమర యెదుధు,మన జాతి పిత మహాత్మా గాంధీ చిత్రపటంకుఉపాధ్యాయులుబృందం,ప్రధానోపాధ్యాయులు ఇరువురు పూలమాలవేసి పూజలు చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయులుకె.క్రిష్ణమూర్తి,హనుమంతప్ప, సుబ్బరామప్ప,మహేష్,నగేశ్,హనుమంతరాయుడు, అనిల్,పెన్నోబిళేష్, రాజేశ్వరి, అరుణ, నాగవేణి, గీతారిణి, రోచనాఫాణి,సుధామణి,మరియు ,చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం లో జరిగిన క్యూఆర్ కోడ్ ఆధారిత నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ: పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 16 :**
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని తహసీల్దార్ కార్యాలయంలో మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గ కోడ్ ఆధారిత నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని, లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.
ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, గురజాల ఆర్డీవో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మార్కెట్ యార్డ్



చైర్మన్ రాజబోయిన మల్లేశ్వరి మధు యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మంజుల అంజి, దేశం శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్



ధూళిపాళ్ల వేణుబాబు, ఎంఆర్ఓ కిరణ్ కుమార్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందన లో శేషుకుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ సత్య కుమార్ జన్మదినోత్స వేడుకలు



**గన్నవరం, నియోజవర్గం**
**(జన సముద్రం న్యూస్ ) సెప్టెంబర్ 16**
కృష్ణా జిల్లా గన్నవరం మండలం దావాజిగూడెం నందు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో మంగళవారం నాడు మానసిక దివ్యాంగుల మధ్య బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ శేషుకుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ శాఖ మాత్యులు శ్రీ సత్య కుమార్ జన్మదినోత్స వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా కృష్ణాజిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఎస్ శేషు కుమార్ మాట్లాడుతూ స్పందన మానసిక వికాస కేంద్రంలో బిజెపి జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ మాత్యులు సత్య కుమార్ పుట్టినరోజువేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు.
హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్,సెక్రటరీ రజిత వెంకట్ జీవితాన్ని పణంగా పెట్టి జీవితమే ఇదీ అనుకొని వారు చదివిన ఉన్నత చదువులు లకు పెద్దపెద్ద కార్పొటు సంస్థలు రెడ్ కార్పెట్ పరుస్తారని అలాంటివి ఏవి వద్దనుకుని ఈ సమాజంలో మనలాంటి తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలు ఎవరైతే మానసిక రుగ్మత గురవుతారో వారిని గుర్తించి జీవితాన్నిచ్చి సక్రమార్గములో పెట్టాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ఆశయం చాలా గొప్పదని శేషు కుమార్ అన్నారు. సమాజ సేవలో నిజంగా జీవితాన్ని అంకితం చేస్తారో వారి ఒక్క పిలుపుతో మనమంతా స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఉన్నత విలువలు,ఆశయాలతో ఈ సమాజానికి ఎంతో గొప్ప సేవలు చేస్తున్న వెంకట్ సేవా కార్యక్రమాలకు తమంతా అండగా ఉంటామని ఆయన అన్నారు.
స్పందన లాంటి సంస్థలను దేశానికి పరిచయం చేయవలసిన అవసరం ఉందని ఆరోగ్య వైద్య శాఖామాత్యులు సత్యకుమార్, అవకాశం ఇస్తే స్పందనకి ఏదో ఒక రోజు ఆయనను ఆహ్వానిస్తామని శేషు కుమార్ తెలిపారు.
స్పందన లో అడుగుపెట్టడం నా పూర్వజన్మ సుకృతమనిఈసంస్థ దేవాలయం లా భావిస్తున్నామని ఈ సమాజానికి గొప్ప సేవలు చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ ను సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ను శేషుకుమార్ అభినందించారు.
గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య మాట్లాడుతూ స్పందన మానసిక వికాస కేంద్రం లో ఉచితంగా విద్యా వైద్య రవాణా భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసి ఎంతో మంది దివ్యాంగుల జీవితల్లో వెలుగు నింపడం అభినందనీయమని ఆమె అన్నారు. స్పందన లాంటి సంస్థకు చేయూత అందించాలని శ్రీమతి నిడమర్తి సౌజన్య పిలుపునిచ్చారు.
శేషు కుమార్ కి, సౌజన్యకి సంస్థ సెక్రటరీ రజిత వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు
అనంతరం స్పందన బాలలకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు పండ్లు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మొర్ల మహీధర్ ,సి.హెచ్ రాజేష్,కొల్లి ష్,బాజీ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

**గన్నవరం నియోజకవర్గం (జన సముద్రం న్యూస్)**
జన్మదిన వేడుకలు గన్నవరం మండల కేంద్రం లో పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ నిడుమర్తి సౌజన్య ,బీజేపీ నాయకులు నిడుమర్తి నాగేశ్వరరావు , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషూకుమార్ , మరియు ముఖ్య అతిధిగా పిఆర్కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ , పాల్గొని కేక్ కటింగ్ చేసి మిఠాయులను పంచి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మాట్లాడుతూ ప్రజా సేవ లో సత్యకుమార్ మాకు ఆదర్శనీయులని కొనియాడారు. వైద్య పరికరాల విషయంలో సదుపాయాల విషయంలో కోట్ల మంది ప్రజలకు ఉపయోగపడే విధంగావైద్య శాఖలో సంస్కరణలు తీసుకొస్తున్నారని సత్యకుమార్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని భగవంతుని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



పిఆర్కె ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ మాట్లాడుతూ.. మంత్రి సత్య కుమార్ వైద్య ఆరోగ్య శాఖ లో ఎన్నో వినూత్న మార్పులు చేస్తూ సామాన్య ప్రజలకు మేలు కలిగే విధంగా చేస్తున్నారని ఆయన కృషి, నిజాయితీ, ప్రజాసేవ పట్ల వారికి ఎనలేని అంకితభావం కలిగి ఉన్నారని ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరించేందుకు ముందుండే నాయకుడిగా, సమాజం కోసం



నిరంతరం కష్టపడుతూ, అందరికీ చేరువైన వ్యక్తిత్వం మన సత్యకుమార్ ది అని కొనియాడారు.
సత్యకుమార్ కి భగవంతుడు ఆరోగ్యం, ఆనందం, ఆయుష్షుప్రసాదించాలనిమనస్పూర్తిగా కోరుకుంటూ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఆయన వెంట ఉండాలని మనసార ఆకాంక్షిస్తున్నాం అని శుభాకాంక్షలు తెలియజేసి కొనియాడారు.

# నెట్ బాల్ సెలక్షన్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన 9 మంది చింతరాజు పల్లె క్రీడాకారులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 16:**
రామనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కడప జిల్లాస్థాయి నెట్ బాల్ సెలక్షన్స్ లో మరోమారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతరాజుపల్లె 9 మంది క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయికి ఎంపీ కావడం జరిగింది. వీరు భవిష్యత్తులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనవలసి ఉంటుంది. అండర్-14 బాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థులు ఆర్. రోహిణి, పి .సుప్రజ మరియు కే. పూజిత దేవి ఎంపిక కావటం జరిగింది. అలాగే బాలురు విభాగంలో 9వ తరగతి విద్యార్థులు కే. వెంకట సాయి, ఆర్ .వినోద్ ఎంపి కావటం జరిగింది. అండర్-17 బాలుర విభాగంలో 10తరగతి విద్యార్థులు ఏ. అభిలాష్ ,కే. గౌతమ్ ఎంపీ కావడం జరిగింది. అలాగే బాలికలు విభాగంలో 9వ తరగతి చదువుతున్న కె.రక్షిత గౌరీ మరియు 10వ తరగతి చదువుతున్న%ఖ%. బుజ్జి ఎంపీ కావడం జరిగింది . మారుమూల ప్రాంతంలో ఈ ఎంపికలకు విశేష కృషి సల్పిన ఫిజికల్ డైరెక్టర్ పి. వెంకటసుబ్బయ్య ని మరియు ఎంపికైన క్రీడాకారులను హెచ్ఎం పి.మేరీ , కమిటీ చైర్మన్ ఆర్. నరసింహులు ఇతర



ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది

# ముఖ్య మంత్రి చేతులచే దివ్యదృష్టి ఆవిష్కరణ





**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 16**
కరీంనగర్ జిల్లా ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులు పాడిన దివ్య దృష్టి వీడియో ఆల్బమ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని తమ నివాసంలో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పిల్లలు దివ్య దృష్టి గల. సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను కూడా అలవోకగా పడడం అభినందనీయమని భాష సరిగా ఉచ్చరించలేని ఈ కాలంలో ఇంత స్పష్టంగా రాగయుక్తంగా స్తోత్రాన్ని ఆలపించడంఆనందాన్నిచ్చిందని అన్నారు.
ఎంతో కృషి అభ్యాసం ఉంటే తప్ప ఇది సాధించలేరని, చిన్నారులు వృద్ధిలోకి రావాలని ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యా రంగంలో చిన్నారులను ప్రోత్సహించడం ఆదర్శనీయమని అన్నారు.
వీడియో ఆల్బమ్కు దర్శకత్వంవహించిననంది శ్రీనివాస్, సంగీతాన్ని అందించిన కె. బి. శర్మ,సంగీత ఉపాధ్యాయురాలు సరళ,వీడియోగ్రఫీ చేసిన లక్ష్మీ గౌతమ్ లను అభినందించారు.

# పశువులకు టీకాలతోనే గాలి కుంట వ్యాధి నివారణ

**కుందుర్పి, సెప్టెంబర్ 16 ,జనసముద్రం:**
పశువులకు టీకాలను వేయించడం వలన గాలికుంట వ్యాధి నివారణ సాధ్యమని ఆదిశేక రైతుల ముందు పయనించాలని గోపాలమిత్ర కార్యకర్త అంజి ,గ్రామ సర్పంచ్, భర్త, అతావుల్లా లు పేర్కొన్నారు., మండల పరిధిలోని పోలేపల్లి గ్రామపంచాయతీ మజార మందలపల్లి గ్రామంలో మంగళవారం పశువులకు పశు వుల విద్యాధికారులు గోపాల్ మిత్ర కార్యకర్త అంజి, అప్పలేపల్లి గ్రామ సర్పంచ్ ఎం హసీనాబీ అతా వుల్లా ఆధ్వర్యంలో గాలికుంట టీకాలను వేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రానున్న నాలుగు నెలల్లో పశువులకు గాలి కుంట వ్యాధి సోకే అవకాశం అధికంగా ఉందన్నారు. తద్వారా గొర్రెల్లో మేకలు పశు వులకు గాలికుంట వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి రాకుండా నివారించవచ్చు అని తెలిపారు.



ఇటీకాల కార్యక్రమాన్ని రైతులు పశువులు ఉన్నవారు ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్విని చేసుకోవాలని కోరారు. గాలికుంట వ్యాధిని పశువులకు ప్రబలకుండా మందస్తు చర్యలులో భాగంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. టీకాలు ఈ కార్యక్రమం లో ఆ గ్రామస్తులు, రైతులు , గోపాల్ మిత్ర కార్యకర్త ,ఆగ్రామ సర్పంచ్, భర్త,లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు



**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ సెప్టెంబర్ 16**
హుజురాబాద్ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగునీటికి,విద్య పరంగా అనేక సేవలు రాజేశ్వర్ రావు అందజేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.
సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,అభిమానులను ఆప్యాయంగా పలకరించారు ప్రణవ్. ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తాత ఆశయాలను కొనసాగిస్తూ,విద్య ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు.
ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు

# మాచర్లలో జేసీ, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన..!

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16.**
మాచర్ల నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్న నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గంలో జరగవల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పనులు, పర్యటన ఏర్పాట్లను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరేతో కలిసి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం సమీక్షించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. స్థానిక కస్తూర్బా గాంధీ, టిట్కో ఇళ్లు, మేకలమండి, దేవలమ్మ చెరువు, 7వ మైల్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## చింతలపూడి మండల కార్యాలయం అధికారిగా శ్రీమతి కె పి కామేశ్వరి

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 16**
చింతలపూడి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు పరిపాలన అధికారిగా పనిచేయుచున్న శ్రీమతి కె పి కామేశ్వరి పదోన్నతి పై చింతపూడి మండలం రెగ్యులర్ ఎంపీడీవోగా నియమించడమైనది. కావున శ్రీమతి కె పి కామేశ్వరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు



# చింతలపూడి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం-ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రాంమూర్తి



**కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 16**
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం చింతలపూడి పంచాయితీ,చింతలపూడి గ్రామంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రాంమూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డుల వినియోగం,ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి అంశాలపై స్పష్టమైన సమాచారం అందించారు. స్థానిక గ్రామ పెద్దలతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యూనిట్ ఇన్చార్జి పోటుకూరి సన్యాసిరావు,మాజీ ఎంపీటీసీ కిలే బాలరాజు,టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్రు పుల్లయ్య,బొంకుల గడ్డయ్య,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి చేవల ప్రసాద్,వీఆర్వో కురుజు వెంకాయమ్మ,చింతలపూడి పంచాయితీ సర్పంచ్ సెగ్గె దేవి,జీసీసీ డీలర్,రేషన్ కార్డుదారులు,వైసీపీ నేత కొప్పు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి లో ఘనంగా జరిగిన డాక్టర్ కోడెల శివప్రసాద్ 6వ వర్ధంతి కార్యక్రమం

జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 16 :
పల్నాటి పులి గా పేరు పొందిన పేద, బడుగు, బలహీన వర్గాలకు అన్ని వేళలా అండగా ఉంటూ పల్నాడు లో తెలుగుదేశం పార్టీ ని ఎప్పుడూ కంచుకోటలా మలిచిన టైగర్ కోడెల శివప్రసాద్ 6వ వర్ధంతి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని టీడీపీ ఆఫీసులో ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పోలేరమ్మ , పాతపాటేశ్వరమ్మ దేవాలయాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



జనసముద్రంన్యూస్, కారంపూడి, సెప్టెంబర్ 16
మాల కన్నమనీడు యూత్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని పాత మాలపల్లిలో గల పోలేరమ్మ మరియు పాతపాటేశ్వరమ్మ దేవాలయాల శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య కి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిరథులు గ్రామ పెదకాపు బొమ్మిన శ్రీనివాసరావు కి, టౌన్ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి కి, వైస్ ఎంపీపీ గాడిపర్తి పూర్ణయ్య కి, గ్రామ సర్పంచ్ బాలు నాయక్ కి, మండల సొసైటీ చైర్మన్ నాగారపు రాముడు కి, చప్పిడి రాము కి, మాజీ ఎంపీపీ నాగులు నాయక్ కి, మాజీ టౌన్ అధ్యక్షులు కటికల బాలకృష్ణ కి, మైనార్టీ అధ్యక్షులు మస్తాన్ జానీ కి, ఎస్ పి ఆర్ కృష్ణ కి, కాల్వ పేరయ్య కి మాల కన్నమనీడు యూత్ కమిటీ తరఫున కాలే శివ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సత్య కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంధం మల్లయ్య


జనసముద్రం న్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 16
ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య,కుటుంబ, సంక్షేమ, వైద్య శాఖా మంత్రివర్యులు సత్య కుమార్ కి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యకుమార్ సార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.





## విద్యార్థిని తలపై కొట్టిన టీచర్ - చిట్లిన పుర్రె ఎముక

జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 16:
మదనపల్లి, పుంగనూరు,
చిత్తూరు జిల్లా పుంగనూరులోని ఓ ప్రైవేట్ స్కూల్లో సాత్విక నాగశ్రీ (11) అనే బాలిక ఆరో తరగతి చదువుతుంది.
క్లాస్‌లో అల్లరి చేస్తోందని హిందీ టీచర్ ఆమె తలపై స్కూల్ బ్యాగ్‌తో కొట్టడంతో తీవ్రంగా గాయపడింది.
మొదట తల్లిదండ్రులు పెద్దగా పట్టించుకోకపోయినా, తలనొప్పి తీవ్రత పెరగడంతో దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు.
అనంతరం బెంగళూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య



పరీక్షలు చేయగా పుర్రె ఎముక చిట్లినట్లు తేలింది.
దీంతో విద్యార్థి తల్లి స్కూల్ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఏపీ రాష్ట్ర వడ్డెర సంఘం కార్పొరేషన్ చైర్మన్ ని కలిసిన కొమెర దుర్గారావు



జనసముద్రంన్యూస్, మాచర్ల సెప్టెంబర్ 16
గుంటూరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘం కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మర్యాదపూర్వకంగా మంగళవారం కలవటం జరిగింది. ఆయన తోపాటు కొమెర అనంతరాములు, బత్తుల సతీష్ కుమార్, కొమెర సాంబ ఛైర్మన్ ని కలిసిన వారిలో ఉన్నారు.

## జానకిడు వెంకటమ్మ మృతదేహానికి నివాళులర్పించిన యనమల మదన్మోహన్





లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16
లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ నందు వెంకటమ్మ మృతదేహానికి యనమల మదన్మోహన్ నివాళులర్పించాడు టిడిపి కార్యకర్త అయినటువంటి జానకిడు చిన్నఆంజనేయులు మాతృమూర్తి అయిన జానకి వెంకటమ్మ గత కొంతకాలంగా అధిక రక్తపోటుతో బాధపడుతూ ఉంది మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఆమె తుది శ్వాస విడిచారు ఈ విషయాన్ని తెలుసుకున్నటువంటి మండల ఇంచార్జ్ యనమల మదన్మోహన్ జానకీడు వెంకటమ్మ మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించాడు వారి కుటుంబానికి అండగా పార్టీ, మరియు రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి వారి కుటుంబం మీకు అండగా ఉంటుందని తెలియజేశాడు
ఈ కార్యక్రమంలో యనమల మదన్మోహన్ కావలి ఆంజనేయులుసుంకరవెంకటరమణకట్టమీదఆంజనేయులు చికెన్ సెంటర్ వేణు,జానకిడు నాగ సాయి, గంటా సుదర్శన్, పట్టికాళ్ళ వెంకటరమణ జానకిడు శివయ్య ఆంజనేయులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## మత్తు పదార్థాల విక్రయాలను ఉక్కు పాదంతో అణిచివేస్తాం : యార్లగడ్డ

గన్నవరం : నియోజకవర్గ (జనసముద్రం న్యూస్)
రాష్ట్రంలో గంజాయి, నల్లమందు, కోకైన్ వంటి మత్తు పదార్థాల విక్రయాలను ఉక్కు పాదం అణచి వేసి యువత బంగారు భవిష్యత్తును కాపాడతామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని ఇండ్లాస్ శాంతి వనం రిహాబిలేషన్ కేంద్రాన్ని మంగళవారం ఉదయం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డితో కలసి సందర్శించారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ గత ఐదేళ్లు రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరగటంతో దానికి బానిసలైన యువత తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాను సమర్థవంతంగా అడ్డుకున్నామన్నారు. ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించినా దొంగచాటు గా అడపా దడపా విక్రయాలు కొనసాగుతున్నాయని వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని నున్న







గ్రామంలో డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి 11 సంవత్సరాల క్రితం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇప్పటివరకు డ్రగ్స్ కి బానిసలుగా మారిన వాళ్ళు, మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఐదువేల మంది చికిత్స చేసి వారిని సాధారణ మనుషులు గా మార్చి జనజీవనస్రవంతిలోకి తీసుకు రావటం అభినందనీయమన్నారు. ఈ శాంతి వనానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారని ఆర్టీసీ చైర్మన్, అధికారులతో మాట్లాడి సత్వరమే బస్సు ఏర్పాటు చేస్తామని యార్లగడ్డ హామీ ఇచ్చారు. రాజకీయాల్లో చేరిన నాటి నుండి బిజెపి లోనే ఉంటూ 1983 లో ఎన్టీఆర్ కి ద్రోహం జరిగిన సమయంలో ఎన్టీఆర్ అండగా నిలిచిన వ్యక్తి ఇంద్రసేనారెడ్డి అని గుర్తు చేశారు. ఆ సమయంలో ఆయన తన ఎమ్మెల్యే పదవిని త్యజించి రోడ్డెక్కి పోరాడారని, అటువంటి కమిట్మెంట్ ఉన్న నాయకులను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఆనాడు ధర్మ పరిరక్షణకు కృషి చేసిన ఇంద్రసేనారెడ్డి నేడు గవర్నర్గా త్రిపుర ప్రజలకు అమూల్యమైన సేవలు అందిస్తున్నారని కితాభిచ్చారు. ఇంద్రసేనారెడ్డి తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోడళ్ల చిన్న రామారావు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరుఅల్లూరి జిల్లా జేసికి,,పిఓకి వినతి పత్రం అందించిన కొయ్యూరు మండలం బాలారంపంచాయతీప్రజలు



జనసముద్రం న్యూస్,తేది సెప్టెంబర్16
కొయ్యూరు మండలం లో బాలా రం పంచాయతీ గిరిజన ప్రాంతం కొయ్యూరు మండలం లోనే ఉండాలిఆవిషయంలో సంబంధించి పంచాయతీ ప్రజలుపాడేరు వెళ్లి తిరుమణి శ్రీ పూజ( ఐఎస్ ఎస్ )పిఓకి అలాగే జేసికి వినతి పత్రం సమర్పించటం జరిగింది.సానుకూలంగా స్పందించినట్ల, సమాచారం అనంతరం పత్రికకు తెలియ జేసిన విషయాలు గిరిజనమండలంలోఉన్నపంచాయతీమైదానప్రాంతం లోవిలీనంచేయాలిఅనికొందరుప్రయత్నములుఆపాలని నొక్కివక్కానించారు. గిరిజనప్రాంతం లోవెనుకబడిన ప్రజలకుఅభివృద్ధి లేనిమాకు మా తరాలకు విద్య,వైద్యం,ప్రభుత్వంఉచితంగాఅందించే రాయితీలు కోల్పోతాము
1/70చట్టం 5వ షెడ్యూలు లోనే బాలా రం పంచాయతీ ఉండాలనిడిమాండ్ వ్యక్తం. వేరే విదంగా జరిగితే తీవ్రంగా నష్టం గిరిజన ప్రజలు అయినా మాకు కలుగుతుంది. జీ ఓ నెంబర్ 3, రద్దు చేయటం వలన గిరిజన ప్రజలు ఉద్యోగము సంపాదించే విధానం ఎంతో కష్టసాధ్యంగా ఉంది పత్యేక డిఎస్సీ కూడ ఐ. టీ. డి ఏ పరిధిలో తీసిన విధానం లేదు ఎందరో నిరుద్యోగులు ఉన్నారు దిగువ మండలం లో గనుక విలీనం చేస్తే మా ముందు ఉన్న మాపిల్లల భవిష్యత్తుకూనష్టం అప్పుడు మేముతప్ప కుండా ఉద్యమబాటలోప్రయాణం చేస్తాము,మాహక్కులు కోసం న్యాయం కోసంఎంత దూరమైన వెలుతాము తెగిస్తాము, పోరాటంచేస్తాము ఇలా కొత్త కొత్త జీ ఓ లు తీసుకొచ్చి మా
భవిష్యత్తులు, మాకున్న రిజర్వేషన్, భంగం కలుగకుండాఅల్లూరి జిల్లా
కలె క్టర్, దినేష్ కుమార్( ఐ. ఏ. ఎస్. )ఈ విషయం లోతప్ప కుండా న్యాయం చెయ్యాలి న్యాయబద్ధముగా వ్యహరించాలని. ప్రజలు యొక్క గోడు ఉన్నత స్థాయి కి తెలియ జేసీ ప్రజా శ్రేయస్సు కోసం భవిష్యత్తు తరాలకు నష్టం కలుగ కుండా
సహాయం చెయ్యాలని, కోరుతున్నా,బాలారం పంచాయతీ గిరిజన ప్రజలు. ప్రస్తుతం మైదానం లో ఉన్నగిరిజన ప్రజల తిప్పలు,పాట్లు చూస్తున్నాము.
ఇప్పుడు మాకు ఉన్న రిజర్వేషన్,, కోల్పోతే డబ్బులు ఇచ్చి ఉద్యోగము సంపాదించ లేము మాయొక్క పిల్లలకుఉన్నత విద్యనుకూడ చదివించాలి అంటే చాలా చాలా కష్టం 22,మండలాలు ఉన్న అల్లూరి జిల్లాలో కొయ్యూరు మండలంలో ఉన్న బాలారం పంచాయతీని ఉంచాలి, మార్పు చేయకుండా ప్రభుత్వం, అధికారులు, గిరిజన ప్రజాప్రతినిధులు, పార్టీ లకుఅతీతంగా ఆలోచన చెయ్యాలి .గిరిజనలు అయినా మాహక్కులకు నష్టం కలుగ కుండా, మా కున్న చట్టం పరమైన విధానాలు ఆవిరి కాకుండా చూడాలి, ఆలోచన చేయాలి ఎటు వంటి అన్యాయం వాటిల్లా కుండా
ప్రతకులాల పరిస్థితిలు గిరిజన ప్రజలైన మాకు రాకుండా,న్యాయం చెయ్యాలని పత్రిక మూలంగా తెలియజేసిన కాళ్ళ వనంబాబు గాది రాజుశ్రీను, నాగులపల్లిరవి కుమార్, వేంపాటి చిన్ననూకరాజు, కొండేజీగణేష్, బంగార్రాజు బచ్చుల సత్యనారాయణ, సీతారపు ప్రవీణ్ కుమార్, లు పాడేరు వెళ్లి వినతి పత్రం సమర్పించారు.

## పిల్లలు 30 మంది ఉన్నా పాఠశాల లేని జోగంపేట గ్రామం.
## -గ్రామస్తులు అధికారుల నుంచి భవన మంజూరు డిమాండ్.

కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 16
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, రాజేంద్రపాలెం పంచాయతీలోని జోగంపేట గ్రామంలో 30 మంది పిల్లలుఉన్నప్పటికీ, స్థానికంగా పాఠశాల లేకపోవడం గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. సమీపంలోని సోలబు గ్రామంలోని పాఠశాలకు వెళ్లడానికి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉండటంతోపిల్లలుప్రతిరోజూతల్లిదండ్రులసహాయం తోనే పాఠశాలకు వెళ్ళవలశివస్తుంది. వర్షాకాలంలో గెడ్డలు పొంగి ప్రవహించడం వంటి సమస్యలు పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నాయని గ్రామ పెద్దలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.
గ్రామ పెద్ద గెమ్మెలి కామేశ్వరరావు మాట్లాడుతూ "సమీప సోలబు గ్రామ పాఠశాలకు వెళ్లి–రావడానికి 3 కిలోమీటర్ల దూరం ఉండటంతో పిల్లలకు ప్రతిరోజూతల్లిదండ్రులుతీసుకువెళ్లి,తిరిగితీసుకువెళ్లాల్సివస్తోందని,ఇది చాలా ఇబ్బందికరంగా ఉందని,గత ఏడాది ఆరు నెలల పాటు మా గ్రామంలో ప్రభుత్వం స్కూల్ ఏర్పాటు చేసి, ఉపాధ్యాయుని పంపించిందని,అప్పుడు మా 30 మంది పిల్లలు క్రమశిక్షణగా చదువుకునేవారని. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, సోలబు పాఠశాలకు పంపిస్తున్నారని,.తక్షణమే అధికారులు స్పందించి,జోగంపేటలో పాఠశాల భవనం మంజూరు చేయాలని అని కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంతల రంగారావు (రమేష్) మాట్లాడుతూ "మండల కేంద్రం నుంచి మా గ్రామానికి 7 కిలోమీటర్ల దూరమేనని, 30 మంది పిల్లలు ఉన్నా పాఠశాల లేకపోవడంతో మండల అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని,సోలబు పాఠశాలకు 3 కిలోమీటర్లు నడిచివేళ్ళవలసి వస్తుందని,వర్షాల్లో గెడ్డలు పొంగి ప్రవాహాలు మారితే తల్లిదండ్రులు పిల్లలను పంపించే సాహసం చేయలేకపోతున్నారని,దీనివల్ల పిల్లల



భవిష్యత్తు దెబ్బతింటుందని, కూటమి ప్రభుత్వం మా గ్రామానికిపాఠశాలభవనంమంజూరు చేసి, ఉపాధ్యాయునినియమించాలని"డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో పిల్లలు,తల్లిదండ్రులు,గ్రామ పెద్దలుపాల్గొన్నారు.

## వజ్జా సత్యవతి జ్ఞాపకార్థంగా మోడల్ ప్రైమరీ స్కూల్ కు సౌండ్ సిస్టం బహుకరణ
## 11000 వేల రూపాయల హెచ్.ఎం. తొమ్మండ్రు యువరాజు కి అందించడం జరిగింది



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 16
మోడల్ ప్రైమరీ స్కూల్ మద్దాయి కుంట వార్త...
మర్రి బంధం గ్రామానికి చెందిన నూజివీడు మండల తెలుగుదేశం పార్టీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వజ్జా.రామారావు ఆర్థిక సహకారంతో ఆయన తల్లి అయిన వజ్జా సత్యవతి జ్ఞాపకార్థంగా మద్దాయిగుంట మోడల్ ప్రైమరీ స్కూల్ కొరకు 11000 వేల రూపాయల విలువచేసే అహుజా సౌండ్ బాక్స్ ను పాఠశాల హెచ్.ఎం. తొమ్మండ్రు యువరాజు కి అందించడం జరిగింది. పాఠశాలలో వసతులు లేవని గ్రహించిన స్థానిక టిడిపి నాయకులు తిరుమరెడ్డి నాగరాజు సంధాన కర్త ద్వారా ఈ సౌండ్ బాక్స్ ను పాఠశాల కి సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం తొమ్మండ్రు యువరాజు మాట్లాడుతూ
పాఠశాల అభివృద్ధి కోసం వజ్జా రామారావు చేస్తున్న సేవలు మరువలేమని తెలిపారు . ఎస్.ఎం.సి చైర్మన్ శివరామకృష్ణ మాట్లాడుతూ ,గ్రామంలో అభివృద్ధిలో కీలకభాగస్వామ్యగా వజ్జా.రామారావు ఉంటున్నారని తెలిపారు .
జెడ్పిహెచ్‌లు మద్దయికుంట హెచ్ఎం భాస్కరరావు మాట్లాడుతూ,పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించటం శుభపరిణామం గా కొనియాడారు.ఈ సందర్భంగా మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం యువరాజు మరియు జడ్పీహెచ్ఎస్ హెచ్.ఎం .డి భాస్కరరావు ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్థిక సహకారంతో సౌండ్ బాక్స్ ని అందించిన వజ్జా రామారావు ని ఘనంగా సన్మానించడం జరిగింది., గ్రామనాయకులుతిరుమరెడ్డి.నాగరాజు మాట్లాడుతూ గ్రామ నాయకులు శ్రేయోభిలాషులు నిస్వార్ధ సేవ భావంతో పాఠశాల అభివృద్ధికి చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు.
.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి వి.లక్ష్మి ,ఎస్ఎంసి చైర్మన్ శివరామకృష్ణ,గ్రామ ఎం.పీ.టీ.సీ శ్రీమతి పి.కళావతి ,గ్రామ టిడిపి నాయకులు టి .నాగరాజు ,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిర్నేని.పద్మకర్ రావు ,.శ్రీనివాస రావు, గ్రామ టిడిపి నాయకులు గణేష్, భారత్,గ్రామ జనసేన నాయకులు ఆనంద్,,తదితరులు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,సెప్టెంబర్17.2025

## మర్రివాడ పంచాయతీలో రాజ్ మ చిక్కులు పంపిణీ

**కొయ్యూరుజనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 16**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం, మర్రివాడ పంచాయతీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట్ రమేష్ నాయుడు చేతుల మీదుగా రాజ్మ చిక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ విత్తనాలు 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం పంపిణీ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు లేకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరినీ రాజ్మ చిక్కులు వంటి పంటలు పండించేలా ప్రోత్సహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అవకాశంలో స్థానిక ప్రజలకు విత్తనాలు పంపిణీ చేస్తూ వారిని ప్రోత్సహించేలా చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు గొలిసింగి



సత్యనారాయణ,గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఆకాడమిక్ క్యాలెండర్లు పంపిణీ

**పుల్లల చెరువు,సెప్టెంబర్16 జనసముద్రం న్యూస్.**

మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంఈవో 2 ఇందిరాప్రసాద్ ఆకాడమిక్ క్యాలెండర్లను మంగళవారం పంపిణీ చేశారు.మండలంలోని 62 పాఠశాలలకు ఆకాడమిక్ క్యాలెండర్లు వచ్చాయని ఎంఈవో2 ఇందిరా ప్రసాద్ తెలిపారు.

## సేంద్రీయ ఎరువులను వాడాలి



**పుల్లల చెరువు,సెప్టెంబర్ 16 జనసముద్రం న్యూస్.**

రైతులు రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడాలని వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట రమణ అన్నారు.మండలంలోని కవలకుంట్ల, పిడికిటివానిపల్లి గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఆయా గ్రామాల్లో సాగు చేస్తున్న పత్తి,వరి నారులను అధికారులు పరిశీలించారు.

ఈ సందర్భంగా సహాయ సంచాలకులు వెంకటరమణ మాట్లాడుతూ,ఖరీఫ్ లో పంటలు వేసిన ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నందు నమోదు చేయించుకోవాలని తెలిపారు.పొలంలో లింగాకర్షక బుట్టలను ఎకరానికి పది చొప్పున అమర్చుకొనిన పురుగు ఉధృతిని తగ్గించుకొన వచ్చునని ఆయన తెలిపారు.పొలంలో వర్షపు నీరు నిలువలేకుండా చూడాలన్నారు.రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులు వినియోగించి భూమిలో సారవంతం పెరిగే విధంగా చూసుకోవాలన్నారు. పంటకు ఎంతవరకు యూరియా అవసరమో అంతే మోతాదులో ఎరువులు వేయాలన్నారు.యూరియా ను ఎక్కువ వాడడం వల్ల భూమిలో సారవంతం.తగ్గి భూమిలో సారవంతం తగ్గి, పెట్టుబడి వ్యయం ఎక్కువగా పెరిగి ఆదాయం తగ్గుతుందన్నారు.యూరియా ఎక్కువగా వాడడం వలన క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులువస్తాయని,రైతులు యూరియా ను తగు మోతాదు లో వాడా లన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో గోపికృష్ణ,ఏఈవోమంత్రు కోటేశ్వరరావు నాయక్,పి.వి.పల్లి విఏఏ ఏం. రాంబాబు,రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ,





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్16**

సీఎంఆర్ఎఫ్ ఫైల్స్ శాసనసభ్యులు వారి కార్యాలయంలో అప్ప గించగానే అడుగంత ఆలస్యం అవ్వకుండా, పార్టీ కార్యాలయాన్ని పంపించి అమౌంట్ శాంక్షన్ చేయించి వెంటనే లబ్ధిదారులను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు వారి కార్యాలయంకు రమ్మని,ఎంతో పారదర్శకంగా చెక్కులు మాకు అందించి మా కుటుంబాల్లో సంతోషాలు నింపుతున్న ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ మా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

## కార్యకర్త పాడే మోసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం గ్రామానికి చెందిన గోపాలపురం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ వాసు వారి తండ్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ బీసీ నాయకుడు బూరెడ్డి బంగారయ్య అనారోగ్యం తో మృతి చెందారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మంగళవారం ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బంగారయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు .అనంతరం జరిగిన అంతిమయాత్రలో



పాల్గొని పాడే మోశారు బంగారయ్య మరణం పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందించిన కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండలంలోని తిరుమల పాలెం గ్రామంలో ఇమ్మని జానకి రామారావు కి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన 67,465/- రూపాయల చెక్కును మరొక అదే గ్రామానికి చెందిన చేబ్రోలు దుర్గాప్రసాద్ కి 28,500/- చెక్కులను రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంక సత్యనారాయణ చేతుల మీదగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి పాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, పాకలపాటి రాములు,పావులూరి శ్రీకృష్ణ, మాసిరెడ్డి గాంధీ, గ్రామ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమలల్లో పాల్గొననున్న మండిపల్లి హరితమ్మ

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**

చిన్నమండెం మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి సతీమణి మండిపల్లి హరితమ్మ దేవగుడిపల్లి గ్రామం లిజల్లా వాండ్లపల్లి కాలనీ మరియు కస్తూర్బా హై స్కూల్ వద్ద బుధవారం రోజు లిఉదయం 9:30 నిమిషాలకు బోరు మోటారు ప్రారంభత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు కావున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు



## సజ్జలు 50 కేజీల మూట 1500 మాత్రమే

- మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం
- చిరుధాన్యాలతోపాటు, జీవాల సంత తొందర్లో ప్రారంభం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**

లక్కిరెడ్డిపల్లె టౌన్ సమీపంలో ఉన్నటువంట మార్కెట్ యార్డు నందు మంగళవారం సాయంత్రం చైర్మన్ ఎస్ ఎండి షఫీ నాయక్ చేతుల మీదుగా 50 కేజీల మూట 1500 రూపాయలకు సజ్జలు వడ్డేపల్లి శ్రీరాములకు,అష్రఫ్‌కు,రెండుమూటలువినియోగదారులకుఇవ్వడం జరిగినది.

చైర్మన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల ప్రకారం లక్కిరెడ్డిపల్లె ఇంచార్జ్ యనమల మదన్మోహన్ సూచనల తో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డును గతానికి భిన్నంగా అభివృద్ధిలోకి తెస్తామని తెలియజేశారు.



ప్రస్తుతం మార్కెట్ యార్డ్ నందు40 క్వింటాల సజ్జలు అందుబాటులో ఉన్నాయని, బయట అంగడి నందు కంటే ఇక్కడ తక్కువగా డబ్బులకు అమ్ముతున్నారని లక్కిరెడ్డిపల్లిమండలప్రజలుసదవకాశాన్నివినియోగించుకోవాలని తెలియజేశాడు తరువాత మంగళవారం నుంచి జీవాల సంత కూడా ప్రారంభిస్తామని చుట్టుపక్కల మండల లు రామాపురం, రాయచోటి గాలివీడు, జీవాల సంత జరుగుతున్న రోజుల్లో కాకుండా లక్కిరెడ్డిపల్లె జీవాల సంత మంగళవారం



ప్రారంభిస్తామనిరైతులువ్యాపారస్తులువినియోగించుకోవాలని తెలియజేశాడు అలాగే ఈ సంతకు ఎటువంటి టోల్ గెట్ ఉండదని తెలిపాడు

ఈ కార్యక్రమంలో చైర్మన్ నాయక్ పాటు కావాలి ఆంజనేయులు, యనమల విశ్వనాథ్ , గంట వెంకటకృష్ణ టీచర్ వెంకటేశ్వర్లు, బాలు, అహ్మద్, రిజ్వాన్, అఖిల్, మల్లీ నాయుడు, అష్రఫ్, రామాంజులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వి .ఆర్. సుబ్బారెడ్డి, వి .ఆర్.సుబ్బమ్మ దంపతుల జ్ఞాపకార్థంఅన్నదానం హైదరాబాద్ పట్టణం నుండి అన్నమయ్య జిల్లాలో



**రైల్వే కోడూరు, జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 16:**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లి, శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్/ సిండికేట్ బ్యాంక్, ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం పాపిరెడ్డి పల్లె,అప్పారావు సర్కిల్ కాశీ నగరం,జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదానఆశ్రమంలో కీర్తిశేషులు, వి.ఆర్ సుబ్బారెడ్డి ,వి.ఆర్. సుబ్బమ్మ ,దంపతుల జ్ఞాపకార్థం ఎలకచర్ల ..చంద్రశేఖర్ రెడ్డి , ఎలకచర్ల.సుమలత దంపతులు మరియు కుటుంబ సభ్యులుపుల్లంపేట మండలం ఉడుమువారిపల్లి వాస్తవ్యులు ప్రస్తుతం హైదరాబాద్ పట్టణంనివాసులు ఎలకచర్ల ,వారి కుటుంబ సభ్యులు వి .ఆర్. సుబ్బారెడ్డి, వి.ఆర్ సుబ్బమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రత్యేక అన్నదానం మహాలయ పక్షం రోజుల సందర్భంగా జీవనజ్యోతి ఆనందనిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో జరిపించి ఎంతోమంది ఆకలి తీర్చి మానవత్వం చాటుకున్నారు ఎంతోమంది ఆకలి తీర్చిన వి.ఆర్ సుబ్బారెడ్డివి.ఆర్ సుబ్బమ్మ దంపతులకు ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన జ్ఞాపకార్థం నివాళులు తెలిపారు ఎలకచర్ల వారి కుటుంబ సభ్యులకు ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ఒక్కొక్కరుగా ప్రత్యేక అభినందనలతో కూడిన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేకంగా పాల్గొని జరిపించారు ముఖ్య అతిథులుగా జీవనజ్యోతి ఆనంద నిలయం వృద్ధుల ఆరోగ్య పరిరక్షకులు విశ్రాంత కమ్యూనిటీ మెడికల్ హెల్త్ ఆఫీసర్ చల్లా. లక్ష్మీకర్ రెడ్డి, జీవనజ్యోతి ఆనంద నిలయం భగవద్గీత బోధకులు భగవద్గీత రైల్వే కోడూరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు చల్లా.విజయభారతి రెడ్డి, ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఫుడ్ ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీ బీ ఖాన్, జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ సాయి దివ్య కు కలెక్టర్ సారు పోతూ పోతూ పోస్టింగ్ ఇవ్వడంలో ఆంతర్యం ఏంటి ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల లవకుమార్

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**

వీరబల్లి మండలం కేజీబీవీ వీరబల్లి ప్రిన్సిపాల్ సాయి దివ్య కి కలెక్టర్ (బదిలీ) పై పోతూ పోతూ పోస్టింగ్ ఇవ్వడం వెనుక అంతర్యం ఏమిటి.... ఏఐఎస్ఏరాష్ట్రఉపాధ్యక్షుడు రవికుమార్ ప్రశ్నించాడు రెండవ శనివారం13/09/2025 తేదీన కలెక్టర్ సారు సెలవు దినాలలో పోస్టింగ్ ఇవ్వాల్సిన అంత అవసరం ఏమి వచ్చింది.

2023 లో వదిలిన కేజీబీవీల రిక్రూమెంట్ అప్లికేషన్, వెరిఫికేషన్, మెరిట్ లిస్టులలో ప్రిన్సిపల్ సాయి దివ్య పేరే లేదు... అయినా ఉద్యోగం వచ్చింది అది మన అధికారుల గొప్పతనం..

రిక్రూమెంట్ ప్రాసెస్ లో 80 మార్కులు ఇంటర్వ్యూలో 20 మార్పులు తీసుకొని మెరిట్ లిస్ట్ తయారు చేయబడును ఆ లిస్టులో కూడా సాయి దివ్య గారి పేరు లేదు.1:3 మెరిట్ లిస్టులో గాని సర్టిఫికెట్ వెరిఫికేషన్ లిస్టులో గానీ ఆమె లేదు చీఫ్ సెక్రటరీ విజనంద్ గారు 11/09/2025 వ తేదీన బదిలీ చేస్తే 13/09/2025 వ తేదీ సెలవు దినాలలోపోస్టింగ్ఆర్డర్లుఇవ్వవలసినంతఅత్యావసరం ఏమొచ్చింది.

పోస్టింగ్ రాంగ్ రూట్లో వచ్చారు పోస్టింగ్ పై విచారణ చేయండి.పాఠశాలల్లో చదివే విద్యార్థినిలను కులం పేరుతో దూషిస్తూ మానసిక వేదన గురి చేసేటువంటి ఈమెకి మరోచోట పోస్టింగ్ ఇవ్వడం వెనుక అంతర్యం ఏమిటి...???

ఎటువంటి విచారణ లేకుండా పనిష్మెంట్ లేకుండా ఆగ మేఘాలమీద పోస్టింగ్ ఇవ్వవలసిన అవసరం ఏమొచ్చింది...

అన్నమయ్యజిల్లాలో ఖాళీగా ఉన్న మొలకలచెరువులో పోస్టింగ్ ఇవ్వకుండా చిన్నమండెం లో ఎందుకు ఇచ్చారు డీఈవో గారికి అంత అత్యవసరం ఏమై ఉంటది??

అన్నమయ్య జిల్లా డీఈఓ సుబ్రహ్మణ్యం గారీ అవినీతిపరులకు వత్తాసు పలుకుతూ తప్పులు చేసే వారిని అందలం ఎక్కిస్తున్నారు ఏమీ తెలియని అమాయకులను మాత్రం నెలలు తరబడి సస్పెండ్ చేసి వారి పొట్ట కొడుతున్నారు.



రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ఇప్పటికైనా స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడే అన్నమయ్య జిల్లా డీఈవో పై సమగ్ర విచారణజరిపిక్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియాస్టూడెంట్స్అసోసియేషన్గా తెలియజేస్తున్నాము.

## ఆటో డ్రైవర్ హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

- 24 గంటల్లో హత్య కేసును చేదించిన పోలీసులు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీఎస్పీ రఘు చందర్

**జగిత్యాల సెప్టెంబర్ 16 జనసముద్రం జిల్లా ప్రతినిధి:**

జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్లపేట గ్రామ శివారులో జరిగిన ఆటో డ్రైవర్ హత్య కేసు కు సంబంధించి నిందితులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ ఆధ్వర్యంలో ఆరు టీం లను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులనుపట్టుకొనిఈరోజురిమాండ్కుతరలించడం జరిగింది.

**వివరలోకి వెళ్తే**..తేదీ 14.09.2025 రాత్రి, ఆటో డ్రైవర్ ఎండీ.నయీముద్దీన్ (50) తన ఆటోలో ప్రయాణికులను తీసుకెళ్తున్న సమయంలో,బీహార్ రాష్ట్రం సంస్తిపూర్ జిల్లాకు చెందిన దర్శన్ సాహ్ని (31),సునీల్‌సాహ్ని(41)లుకిరాయి ప్రయాణికులుగా ఎక్కారు. ప్రయాణంలో కిరాయి చెల్లింపు విషయమై డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగిన నిందితులు, డబ్బు ఇవ్వకుండా గొడవ చేసి, మృతుడి మెడను గుడ్డతో నులిమి,అనంతరం బండరాయితో దాడి చేసి క్రూరంగా హత్య చేశారు.హత్య అనంతరం మృతుడి వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను దోచుకుని, అక్కడి నుంచి పరారయ్యారు.

ఈ ఘటనపై కేసు Cr. No. 391/2025, U/Sec.




103(1) BNS కింద నమోదు చేసి, ప్రత్యేక బృందాలుఏర్పాటుచేసిదర్యాప్తుచేపట్టినపోలీసులు, ఆధారాలను సేకరించి, తక్షణమే నిందితులను పట్టుకున్నారు.

వారి వద్ద నుంచి హత్య సమయంలో ఉపయోగించిన రక్తపు మరకలున్న దుస్తులు, దొంగిలించిన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

పై కేసును 24 గంటల్లో చేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ మరియు రూరల్ ఎస్సై సధాకర్ మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

# మండల కేంద్రంలో పోషన్ భీ పడాయి భీ ట్రైనింగ్ కార్యక్రమం

**సెప్టెంబర్ 16 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)**

చింతపల్లి మండలం కేంద్రంలోనీ ఐసిడిసి కార్యాలయంలో పోషన్ భీ పడాయి భీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలంలోని 3సెక్టార్లు అదేవిధంగా నాంపల్లి మండలం పసునూరు సెక్టార్ టీచర్స్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పోషన్ భీ పడాయి భీ ట్రైనింగ్ కార్యక్రమం 15/09/2025 నుండి 17/09/2025 వరకు జరుగుతుంది సూపర్వైజర్ సుగుణ విజయలక్ష్మి తెలియజేశారుఈ ట్రైనింగ్ లో భాగంగా ప్రీ స్కూల్ గురించి అలాగే పోషకాహారం గురించి, లోపపోషణనునివారించడానికిచేస్తున్నకార్యక్రమాలు, పిల్లల సమగ్రాభివృది మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఏ. డబ్ల్యు. సి. లో చేయవలసిన



కార్యక్రమాలు పై టీచర్స్ కి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది ట్రైనింగ్ కార్యక్రమంలో సూపర్వైజర్లు



సుగుణ, విజయ లక్ష్మీ, అంజమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ శ్రీను, టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# పోషణ్ భీ పడాయి భీ 3 రోజుల శిక్షణా కార్యక్రమాలు



**కోరుట్ల నియోజకవర్గం**
**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**


మెట్ పల్లి తేది 15- 9- 2025 నుండి17- 9- 2025 వరకు అంగన్వాడి టీచర్లకు మూడు రోజుల



శిక్షణ కార్యక్రమం ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాము
శిక్షణ కార్యక్రమానికి మెట్పల్లి అర్బన్ రూరల్ ఇబ్రహీంపట్నం మండలం అంగన్వాడీ టీచర్లు శిక్షణ కార్యక్రమానికి హాజరవుతున్నారు డే- 1ట్రైనింగ్ లో నవచేతన(0- 3 సం పిల్లల) ప్లే బేస్డ్ లెర్నింగ్ ప్రారంభ బాల్య ప్రేరణ కోసం గృహసందర్శనలు సంరక్షకులకు శిక్షణ, నవచేతనలో140 యాక్టివిటీస్ గురించి సంరక్షణ యొక్క ప్రధాన భాగాల గురించి ఆధార్ షీలా(3- 6 సం పిల్లలు) పిల్లల ఆకాంక్షలను అర్థం చేసుకోవడానికి సమూహ కార్యకలాపాలు , బాల్యవిద్య యొక్క ప్రాముఖ్యత పై సమూహ చర్చ అభివృద్ధి రంగాల పరిచయం 1000డేస్ ప్రాముఖ్యత పై సమూహ చర్చ తల్లి పాల ప్రాముఖ్యత నవజాత శిశువు సంరక్షణ0- 5 సం పిల్లల బరువులు పై అంశాలపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సి డి పి ఓ కె మణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఇట్టి కార్యమంలో రెండు మండలాల అంగన్వాడి టీచర్లు , సూపర్ వైజర్ షమీంసుల్తానా,ప్రతిభ డి పి ఏ ప్రశాంత్ డి ఈ ఓ మానస పాల్గొన్నారు.




# నాగార్జున సాగర్ 14 గేట్లు ఎత్తివేత



**జన సముద్రం న్యూస్ పలనాడు జిల్లా ప్రతినిధి . సెప్టెంబర్ 16**

శ్రీశైలం ప్రాజెక్టు నుండి వరల నీటి ప్రవాహం పెరగటంతో సాగర్ ప్రాజెక్ట్ అధికారులు మంగళవారం నాడు 14 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 110908 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రానికి 32967 క్యూసెక్కులు , కుడి కాలువకు 9500, ఎడమ కాలువకు 7029, ఎస్ ఎల్ బి సి కి 2400, వరద కాలువకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 142576 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 163104 క్యూసెక్కులు. ప్రస్తుతం సాగర్ నీటిమట్టం 588.30 అడుగులు కాగా ఇది 306.9878 టీఎంసీలకు

# గోల్డెన్ బేకరీ & స్వీట్స్ షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న మిన్నంరెడ్డి.మౌర్య రెడ్డి...



**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**

మంగళవారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే మదనపల్లి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసుకున్న గోల్డెన్ బేకరీ & స్వీట్స్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి యువ నాయకుడు మౌర్య రెడ్డి ఈ సందర్భంగా షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు..

# కుక్కలు బాబోయ్ పిచ్చి కుక్కలు
# జగనన్న కాలనీ వద్ద పిచ్చికుక్క దాడి - వృద్ధురాలు గాయాలు

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**



రాయచోటి రూలర్ పరిధిలోని గంగోత్రి ఫ్యాక్టరీ సమీపంలోని జగనన్న కాలనీ వద్ద పిచ్చికుక్కల ఉన్మాదం తీవ్రంగా పెరిగిపోతోంది. సోమవారం రాత్రి 50 సంవత్సరాల వృద్ధురాలిపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వెల్లడించారు. ప్రజలు భయాందోళనలకు గురవుతుండగా, వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# వైఎస్ఆర్సిపి నేతల ఆధ్వర్యంలో యూత్ అధ్యక్షుడు పుట్టినరోజు వేడుకలు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 16 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారక తిరుమల శ్రీ కృష్ణదేవరాయల కాపు కళ్యాణ ఫంక్షన్ హాల్ నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు వైఎస్ఆర్సిపి నేతలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ హెూమంత్రివర్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి తానేటి వనిత జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పూలమాల తో సత్కరించి సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్ ,గ్రామ పార్టీ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు ,సీనియర్ నాయకులు ఉక్కుర్తి వెంకట్రావు ,ఇమ్మడి నాగేశ్వరరావు (నాగు) ,కొల్లి సుబ్బారావు ,బొండాడ సాక్షి వార్డ్ మెంబర్ , నడికట్టు చిన్న, బొంతు సింహాచలం పలువురు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# డంప్‌యార్డ్ వెనుక రోడ్డు సమస్యను పరిష్కరించండి : అహ్మద్‌గూడా డబుల్ బెడ్ రూమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు

**మేడ్చల్,జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**



మేడ్చల్ నియోజకవర్గం, అహ్మద్‌గూడా డబుల్ బెడ్‌రూమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు , కాలనీ వాసులు మంగళవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో కమిషనర్ సూపరిడెంట్ ఎగ్జిక్యూటివ్ రమాదేవిని కలిసి దమ్మాయిగూడ నుండి అహ్మద్‌గూడాకు వెళ్లే మార్గమైన డంప్‌యార్డ్ వెనుక ఉన్న రోడ్లో వీధి దీపాలు లేకపోవడం, అటవీ శాఖకు చెందిన స్థలం కావడం వల్ల రాత్రి కాగానే మందు బాబులకు ,గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, రాత్రి సమయంలో ప్రజలు అటువైపు నుండి ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారని , ముఖ్యంగా మహిళలు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని, సదరు సమస్యలను పరిష్కరించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సందీప్, కాలనీవాసులు సంతోష్ , శంకర్,నర్సింగ్ రావ్ పాల్గొన్నారు.

# యాత్ర దానం పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల సెప్టెంబర్ 16 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నూతనంగా చేపట్టిన యాత్ర దానం కార్యక్రమంలో భాగంగా యాత్ర దానం పోస్టర్ ను ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో డిఎం కల్పన, ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాలుర బాలికల గురుకుల పాఠశాల వసతి గృహము ఆకస్మిక తనిఖీ

- మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి
- కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

చొప్పదండి పట్టణ సమీకృత బాలుర వసతి గృహము మరియు ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహము బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ..

అశ్విని తానాజి వాకడే, ఐఏఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కరీంనగర్ జిల్లా తేది:16.09.2025 మంగళవారం రోజున చొప్పదండి పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద గల సమీకృత బాలుర వసతి గృహము మరియు SC సాంఘీక సంక్షేమ వసతి గృహము బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసినారు. వసతి గదులను, టాయిలెట్లను పరిశీలించినారు. శిథిలావస్థలోని భవనములను వెంటనే తొలగించుటకు మరియు టాయిలెట్లకు సంబంధించి అవసరమగు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టుటకు



హాస్టల్ వార్డెన్ మరియు సంబంధిత ఎస్ఇ మొదలగు వారిని ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, తహశీల్దార్ పి. నవీన్కుమార్, ఆర్ఐ త్రిపాల్సింగ్, యంపిడిఓ ఆర్. వేణుగోపాల్రావు, యంపిఓ జి. రాజ్గోపాల్రెడ్డి మరియు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి. నరేష్, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్నం అంజయ్య, వార్డు అధికారులు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదగా కరపత్రాల విడుదల,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16:** ఈనెల 22వ తేదీన హైదరాబాదులో నీ రవీంద్ర భారతిలో నిర్వహించే మాదిగల కృతజ్ఞత సభ పోస్టర్లను మంగళవారం రోజున రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు, ఈ కార్యక్రమంలో కలగూర తిరుపతి మాదిగ, జిల్లా ఇంచార్జ్ పొన్నాల జనార్ధన్ మాదిగ, ఎస్ రెడ్డి తిరుపతి పాల్గొన్నారు

# యువకుడు అదృశ్యం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.16)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అదృశ్యం అయిన ఘటన చోటుచేసుకుంది.ఘట్కేసర్ సిఐ బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం. బిసంబర్ సైని అనే వ్యక్తి ఐదు సంవత్సరాల క్రితం తన కుటుంబంతో కలిసి బీహార్ నుండి హైదరాబాద్ కు పని కోసం వలస వచ్చి, గడ్డి కోసే పనిలో ఎదులాబాద్ లో రామి రెడ్డి పొలంలో పనిచేస్తుడు. అతని కొడుకు సాజన్ కుమార్ బిసంబర్,వయస్సు 17 సంవత్సరాలు,తండ్రి తో పాటు ఉంటూ గడ్డి కోసే పనిలో ఉంటున్నాడు.అయితే ఆ వ్యక్తికి మతిస్థిమితం సరిగ్గా లేదు.సెప్టెంబర్ 8న సాయంత్రం 4:10 గంటలకు ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫిర్యాదు దారుడు తన కొడుకు కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికాడు కానీ ఎక్కడ ఆచూకీ లభించలేదు. సాజన్ ఎత్తు 5.2 అడుగులు, తప్పిపోయిన సమయంలో తెల్ల చొక్కా, నల్ల జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఎం బాలస్వామి తెలిపారు...




# దశాబ్దాల కల సాకారం

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో..**
**- అర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు మంజూరు**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):** చొప్పదండి రూరల్ మండల బీజేపీ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు స్థానికులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. గతంలో ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుథీ రోడ్డు నిర్మాణం వల్ల సమీపగ్రామాలప్రజలరవాణాసమస్యలుతీరుతాయని, గోపాలరావుపేట ఒక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. జూలపల్లి, ధర్మారం, చొప్పదండి మండలాల ప్రజలు రామడుగు, పెగడపల్లి, మల్యాల, జగిత్యాల వంటి పట్టణాలకు, అలాగే కొండగట్టు, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలకు సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు.

కృతజ్ఞతలు తెలియజేసిన బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 868 కోట్ల నిధులు మంజూరు కాగా కేవలం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనే 150 కోట్లు వచ్చాయని ఇందులో మూడో వంతు 50 కోట్ల రూపాయలు చొప్పదండి నియోజకవర్గానికి రావడం చాలా అనందకరమని, ఈ రోడ్డు మంజూరు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారికి ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అర్నకొండ నుండి రాగంపేట, గోపాలరావుపేట, బూరుగుపల్లి మీదుగా మల్యాల క్రాస్ రోడ్డు వరకు ఉన్న ఈ సింగిల్ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో డబుల్ రోడ్డుగా మార్చాలని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి. గతంలో కూడా సింగిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించడంతోపాటు ఎన్నోసార్లు బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. ఎట్టకేలకు డబుల్ రోడ్డు మంజూరు కావడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది.

ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, స్థానిక సంస్థల జెడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్యమాజీమండలఅధ్యక్షులుమావురం సుదర్శన్ రెడ్డి, బైరగోని కిట్టు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, దామెర మధుసూదన్ రెడ్డి, సింగసాని కనకయ్య, గసిగంటి రవి, గొల్లపల్లి మునీందర్, దీకొండ శంకర్, మేకల రాములు, మల్లేశం, వెంకటేష్, దూస చిరంజీవి, పరశురాం, అశోక్, ఇరుకుల రాజు, బాబు తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ నిర్వాసితులకు పరిహారం అందజేస్తాం

**- నిర్వాసితులకోసం రూ.23 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**
**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**- నారాయణపూర్, మంగపేట గ్రామస్తులు బరోసా కల్పించిన ఎమ్మెల్యే**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):** ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు.

గంగాధర మండలం నారాయణపూర్, మంగపేట గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగా ధరలోని ప్రజా కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం అందించడానికి ప్రభుత్వం 23 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నిర్వాసితులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి నిర్వాసితులు ఆందోళనకు గురికా వద్దని, అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయి.



**- ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స సేవలు వినియోగించుకోగలరు**
**- మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్**

**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: సెప్టెంబర్ 16 :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసూతి సేవలతో పాటు ఇకనుండి శస్త్ర చికిత్స సేవలు అందనున్నాయని మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి మాట్లాడారు. గత కొన్ని నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పట్టుదలతో ప్రారంభించబడిన ఆసుపత్రిలో మొదటి సరిగా శస్త్ర చికిత్స జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఆపరేషన్ జరిగిన వ్యక్తులు పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆపరేషన్ చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి ని అభినందించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ ల చొరవతో గైనకాలజీ సేవలతో పాటు ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. దండేపల్లి మండలానికి చెందిన లక్ష్మీ అనే గర్భిణి స్త్రీ , శుక్రవారం, శనివారం అనూష అనే గర్భిణి స్త్రీ లకు శస్త్ర చికిత్స చేయడం వారు పుట్టిన పిల్లలతో పూర్తి ఆరోగ్యంతో ఈరోజు డిశ్చార్జ్ అవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గర్భిణీ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ స్రవంతి, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ పవిత్ర లతో పాటు అనస్థీషియా డాక్టర్ ఆకుల శ్రీనివాస్ గా మేము ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటామన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని రకాల వైద్యసేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డి సి హెచ్ ఎస్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం కోటేశ్వర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, గైనకాలజిస్ట్ డాక్టర్ స్రవంతి, పిడియాట్రీషియన్ డాక్టర్ పవిత్ర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీ చేసేంత వరకు విశ్రమించేది లేదు

## రైతు లేనిదే రాజ్యం లేదు





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.16)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ లో రైతు రుణమాఫీ సాధన సమితి అధ్యక్షుడు గౌరీశంకర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

రైతు రుణమాఫీ రిలే నిరాహారదీక్ష 7వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా రేస్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఘట్కేసర్ లో 1189 మంది రైతులకు రుణమాఫీ కాలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులందరికీ రుణమాఫీ ఇస్తామని గద్దెనెక్కితే రూ.2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తామని కాంగ్రెస్ వాగ్దానం చేసిందని,అధి కారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా..రుణమాఫీ కాలేదన్నారు.ఎవరికి చెప్పిన ప్రయోజనం లేదని,భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగిందని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి మ రైతుల కోసం పట్టించుకుని రుణమాఫీ అయ్యేవిధంగా సహాయ పడాలని అన్నారు.మంగళ వారం రోజున దీక్షలో కూర్చున్న ఘణపురం రైతులు వేముల సాయి గౌడ్,బొక్క రవీందర్ రెడ్డి,కట్ట ఉపేందర్ రెడ్డి,చింతల భాస్కర్ రెడ్డి,బోనకుర్తి అర్జున్,చామకూర సత్యనారాయణ రెడ్డి,దీక్షలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి,ఏనుగు సుదర్శన్ రెడ్డి,మారం లక్ష్మారెడ్డి,రేసు బొక్క స్రవంతి,కృష్ణారెడ్డి దంపతులు, లక్ష్మారెడ్డి,సింగిరెడ్డి సాయిరెడ్డి,బొక్క సురేందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,బచ్చు నాగేష్ కుమార్ గుప్తా,గడిల సంజీవ రెడ్డి,ఎర్రోళ్ల మురళి,ఆనంద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

**కుందుర్పి, సెప్టెంబర్,16, జన సముద్రం న్యూస్:** మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో వుండు వైసిపి మండల ప్రాదేశిక సభ్యులు, వైసిపి యంపిటిసి, ప్రజాప్రతినిధులు బోయ,మసీదు ,కవిత ఓంకేష్ కుమారుడు బోయ,మౌర్య( 5) వయస్సు కల చిన్నారి కర్నాటకలోని బెంగళూరు పట్టణంలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 13న రాత్రి 8గంటలమయంలో మృతి చెందారు. ఈక్రమంలోనే చిన్నారి మౌర్య తొలత జ్వారం బారిన పడినందున తొలత అనంతపురం సవేర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనంతరం బెంగళూరు లోని కిద్వాయి ఇందిరాగాంధీ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స చేయించామని తెలిపారు. ఈ క్రమంలోనే హృదయంలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆపరేషన్ చికిత్స చేసినా అనంతరం బాలుడు మౌర్యకు బిట్స్ రావడంతో ఈనెల 13 రాత్రి ఎనిమిది గంటల సమయంలో తది శ్వాస వీడినట్లు చిన్నారి తల్లిదండ్రులు తెలిపారు. ఇంత చిన్నారి తల్లిదండ్రు కన్నీటి పర్యవంతం చెందారు. మృతి చెందిన చిన్నారి తల్లిదండ్రులుకు ఒక కుమారుడు, కుమార్తె ఇద్దరు పిల్లలు కలరు.మా కుమారుడు కు మెరుగైన వైద్య చికిత్స కోసం వ్యయం ఖర్చు చేసిన చివరికి ప్రాణం నిలువ లేదని వారు ఆవేదన గురయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యులకు మాజీ మండల వైసీపీ కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, సీనియర్ జర్నలిస్ట్, బి, కోదండరాములుచిన్నారి అనారోగ్యంతో మృత్యువాత పడడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. బాలుడికి ఆత్మ శాంతి కలగాలని , వారు ఐదు నిమిషాలు మౌనం పాటించారు.ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.




ఆ కుటుంబానికి ఆ దేవుడు మనోధైర్యం కల్పించాలని వారు దేవుడుని ఆకాంక్షించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.16)జనసముద్రం న్యూస్** బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన మార్త రమేష్ కుమార్తె మార్త శ్రీ వెన్నెల ఇటీవల మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నర్సింహ,మాజీ ఎంపీటీసీ నకిర్త అశోక్,మాజీ వార్డ్ సభ్యులు తలారి మల్లేష్,సీనియర్ కాంగ్రెస్‌నాయకులు జంగ మహేష్,మార్త ఉపేందర్,శాడ విజయ్ కుమార్,ఇటికాల నవీన్ కుమార్,బూరుగుపల్లి



నరసింహ,ఉప్పల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - విద్యార్థుల ప్రాణాలు పణంగా, అధికారులు నిర్లక్ష్యం

1. వర్షం పడితే క్లాస్‌రూములు చెరువుల్లా - చదువు కాక ఇబ్బందులు
2. గోడలు, స్లాబ్‌లు ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో తల్లిదండ్రుల ఆవేదన
3. "నువ్వు ఎవరు అడగడానికి?" - అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఆగ్రహం
4. 250 మందికి పైగా విద్యార్థులు శిథిల భవనంలోనే చదువుకుంటున్నారు
5. కలెక్టర్ తక్షణ జోక్యం అవసరం - గ్రామస్తుల డిమాండ్



**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 16**
**సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం**
**క్రైమ్ రిపోర్టర్ ఖాజా పాషా**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా రంగంలో ఒకప్పుడు ప్రతిష్టాత్మక స్థానాన్ని సంపాదించింది. వందలాది మంది విద్యార్థులు చదివి, మంచి స్థానాలు సంపాదించారు. అయితే నేడు అదే పాఠశాల శిథిలావస్థలోకి చేరి విద్యార్థుల ప్రాణాలను పణంగా పెడుతోంది.

**వర్షం పడితే క్లాస్‌రూమ్‌లు చెరువుల్లా**

ఇటీవలి కాలంలో వర్షాలు కురిసినప్పుడల్లా క్లాస్‌రూమ్‌లు నీటితో నిండిపోతున్నాయి. ఫలితంగా విద్యార్థులు నేలపై కూర్చోవడం అసాధ్యం అవుతోంది. పిల్లలు తడిసిన గోడల మధ్య చదువుకోవాల్సి వస్తోంది. విద్యార్థుల బ్యాగులు, పుస్తకాలు చెడిపోతున్నాయి. ఈ దుస్థితిని తల్లిదండ్రులు చూసి హృదయం చెదరిపోతుందని చెబుతున్నారు.

**గోడలు, స్లాబ్‌లు కూలిపోతాయోనన్న భయం**

పాఠశాల గోడలు పగుళ్లు పడుతూ, స్లాబ్ నుంచి పెచ్చులు రాలిపడుతున్నాయి. ఎప్పుడైనా గోడలు కూలిపోతాయేమోనన్న భయంతో పిల్లలను పాఠశాలకు పంపడానికే తల్లిదండ్రులు వెనుకాడుతున్నారు. "ఒకవేళ చిన్నారులపై గోడ కూలిపోతే ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

**తల్లిదండ్రుల ఆవేదన**

"మా పిల్లలు పాఠశాలకు వెళ్ళి తిరిగి వస్తారో లేదో అన్న భయం మాకుంది. ఇలాంటి భవనాల్లో చదివించడం కంటే చదువు ఆపేస్తే మేలు అనిపిస్తోంది. జరగరాని ప్రమాదం జరిగితే అధికారులే బాధ్యత వహించాలి" అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం మరింత కలవరపాటు**

పాఠశాల పరిస్థితిని పత్రికా విలేకరులు ప్రశ్నించగానే అధికారులు "నువ్వు ఎవరు నాకు అడగడానికి?" అంటూ ప్రతిస్పందించారని సమాచారం. విద్యార్థుల భవిష్యత్తు, ప్రాణ భద్రతను ఇలా తేలిగ్గా తీసుకుంటున్న అధికారుల వైఖరిపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

**గ్రామస్తుల స్పందన**

గ్రామస్తులు కూడా ఈ పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఈ పాఠశాలలోనే మా పిల్లలందరూ చదువుకుంటున్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు అభివృద్ధి పేరుతో ఖర్చు చేస్తున్నా, మా పాఠశాల మాత్రం శిథిలావస్థలో ఉంది. విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడకముందే చర్యలు తీసుకోవాలి" అని వారు డిమాండ్ చేస్తున్నారు.

**చరిత్రలో నిలిచిన పాఠశాల నేడు దయనీయ స్థితిలో**

ఈ పాఠశాల దశాబ్దాల చరిత్ర కలిగింది. ఎన్నో తరాలు ఇక్కడ చదివి ఉన్నత స్థానాలు సంపాదించాయి. అయితే ప్రస్తుతం 250 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్న ఈ పాఠశాల భవనం పూర్తిగా జీర్ణావస్థలోకి వెళ్లిపోయింది. పాత భవనం కూలిపోతే ఏం జరుగుతుందోనన్న ఆందోళన విద్యార్థుల్లోనే కాదు గ్రామస్తుల్లోనూ నెలకొంది.

**తక్షణమే కలెక్టర్ జోక్యం అవసరం**

పాఠశాల పునరుద్ధరణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. చిన్నారుల ప్రాణాలతో అధికారుల నిర్లక్ష్యం ఆడుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

# మండల కేంద్ర లోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆకస్మిక సందర్శించిన తహసీల్దార్





**సెప్టెంబర్ 16 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)** చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలన్ని తహసీల్దార్ రమాకాంత్ శర్మ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా చింతపల్లి జి.పి.ఓ. , మండల రెవెన్యూ గిర్దావర్ కూడా పాల్గొన్నారు.

తహసీల్దార్ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ సందర్భంగా వడ్డించిన వంటకాలను రుచి చూశారు. ఆహారం నాణ్యత బాగుందని, ఎలాంటి సమస్యలేదని తహసీల్దార్ రమాకాంత్ శర్మ అభిప్రాయపడ్డారు.

అదేవిధంగా విద్యార్థుల వసతి, విద్యా సౌకర్యాలపై కూడా ఆరా తీశారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# బి.కొత్తకోటలో ఘోరం చోటుచేసుకుంది

- ప్రమాదవశాత్తు నిర్మాణం లో ఉన్న బిల్డింగ్ లోని సంపులో పడి చిన్నారి మృతి.
- మృతిచెందిన చిన్నారి మండల పరిషత్ స్కూల్ (పడమర)లో నాలుగవ తరగతి చదువుతున్న కళ్యాణ్ (8) గా గుర్తింపు.

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, బి కొత్తకోట, సెప్టెంబర్ 16:-** బి.కొత్తకోట పి.టి.యం రోడ్డుకు చెందిన తోపుడు బండి పండ్లవ్యాపారి ఈశ్వరప్ప కుమారుడు కళ్యాణ్ తోటి స్నేహితులతో కలిసి ఆడుకుంటుండగా ఒక్కసారిగా కళ్యాణ్ కనిపించకపోవడం తో తోటి స్నేహితులు ఎంత వెతికినా కనబడక పోవడంతో తల్లిదండ్రులకు విషయం తెలుపగా. నిర్మాణంలో ఉన్న రూములో గమనించగా సంపులో విగత జీవిగా పడిఉన్న చిన్నారిని బయటకు తీసిహుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపిన వైద్యులు. తల్లిదండ్రులు,బంధుమిత్రుల ఆర్తనాధాలతోఆసుపత్రి ఆవరణం నిండిపోయింది . బి.కొత్తకోట పోలీసులు



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హమాలీల నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట,మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థాన ఆవరణలో హమాలీల నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్,జిల్లా హమాలి సంఘం ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న,సీఐటీయూ మండల నాయకుడు గునిగంటి మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మండల కమిటీలో అధ్యక్షుడిగా సూరబోయిన మల్లయ్య,ఉపాధ్యక్షుడిగా సూరబోయిన వీరన్న,ప్రధాన కార్యదర్శిగా రావుల యాకయ్య, సహాయ కార్యదర్శిగా కోడి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..

హమాలీలకు రూ.10 లక్షల ప్రమాద బీమా,50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ సౌకర్యం,గుర్తింపు కార్డులు,హెల్త్ కార్డులు,అడ్డాల ఏర్పాటు వంటి అంశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ.. హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తమ సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రావుల ఉప్పలయ్య, కట్ల రామచంద్రు,తండ యాకయ్య, సుంకరి నాగేష్,రాసమల్ల యాకయ్య,ఎల్లావుల యాకయ్య, రేఖ మల్లయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनसमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram